
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జోగుళాంబ
గద్వాల
శనివారం, 5 ఆగస్టు 2017, పేజీలు:20



ఉండవల్లిలో పూజలు చేస్తున్న మహిళలు



వైభవం.. వరలక్ష్మీ వత్రం

దేవాలయాల్లో మహిళల ప్రత్యేక పూజలు

20

సబ్సిడీకి స్వస్తి

కేంద్రప్రభుత్వం గ్యాస్ కనెక్షన్‌లకు ఇస్తున్న రాయితీని దశల వారీగా ఎత్తి వేయడానికి రంగం సిద్ధమైంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం భరిస్తున్న రాయితీని పెంచుతారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వారికి నిరాశే మిగులుతోంది. ఇప్పటికే రెండు సార్లు గ్యాస్ ధరలు పెరిగాయి. డిసెంబర్ చివరి వారంలో గ్యాస్ ధరను రూ. 50 పెంచారు. అనంతరం మూడు నెలల క్రితం మరో రూ. 90 పెంచారు. పెరిగిన ధరలతో ఇప్పటికే సతమతమవుతున్న ప్రజలకు గ్యాస్ రాయితీని పూర్తిగా ఎత్తివేస్తే జిల్లా ప్రజలపై కోట్లలో భారం పడనుంది.

3లో

జిల్లాలోని గ్యాస్ కనెక్షన్‌ల వివరాలు

మొత్తం గ్యాస్ కనెక్షన్‌లు	1,06,211
నెలకు వాడే సిలిండర్లు	33,780
మొత్తం కుటుంబాలు	1,44,931



భారం పడకుండా చూడాలి

వంట గ్యాస్ ధర ఇప్పటికే రెండు సార్లు పెంచారు. ఇప్పుడేమో రాయితీ తగ్గిస్తామంటున్నారు. ఇలా అయితే మా లాంటి మధ్యతరగతి వారికి ఇబ్బందికరంగా ఉంటుంది. రాయితీలను తగ్గించకుండా ప్రభుత్వం చూడాలి. ఇప్పటికే చౌక ధర దుకాణాల్లో చక్కెరను బంద్ చేశారు. మా లాంటి వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలి.

\- మంజుల, గృహిణి








కాయలు లేని ఊడలు

వేరుశనగ దిగుబడులపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఊడలు వచ్చినా కాయగాకపోవడంతో దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 15 వేల ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేశారు. అయితే విత్తనం వేసే సమయంలో వ్యవసాయ శాఖ నుంచి అందకపోవడంతో రైతులు వివిధ ప్రాంతాల్లో కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పంట ఏపుగా పెరిగిందే తప్పా ఆశించిన స్థాయిలో కాయ రాకపోవడంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు.

- నట్టేన ముంచిన నాసిరకం విత్తనాలు
- ఊడలు తప్పా కాయల్లేని వేరుశనగ
- 15వేల ఎకరాల్లో ఇదే పరిస్థితి
- ఆందోళనలో చెందుతున్న రైతులు

3



దిగుబడి దిగులు

3



మృతి చెందిన గొర్రె

అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట ఇది.. ఊపిరాడదని తెలిసినా ఒకే వాహనంలో వందల గొర్రెలను తరలించిన వైనమిది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పథకం కోసం అనంతపురం నుంచి జీవాలను తీసుకొస్తుండగా ఈ ఘటన జరిగింది.

గొర్రెలు మృతి

ఒకే వాహనంలో తరలింపు.. ఊపిరాడక వందకు పైగామృత్యువాత

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆర్టీసీని వ్యాపార దృష్టితో చూడొద్దు

● మురళీధర్ రెడ్డి, గద్వాల డిపో మేనేజర్



గద్వాల అర్బన్: విద్య, వైద్య రంగాలతో పాటు ప్రజా రవాణాలో కీలకంగా సేవ లందిస్తున్న ఆర్టీసీని లాభ నష్టాల దృష్టి చూడరాదని టీఎస్ఆర్టీసీ గద్వాల డిపో మేనేజర్ మురళీధర్ రెడ్డి అన్నారు. ఆయన్ను శుక్రవారం ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ చేయగా పలు విషయాలు వెల్లడించారు.

డిపోలో ఎన్ని సర్వీసులు ఉన్నాయి. నిర్వహణ ఎలా ఉంది?

డిపోలో మొత్తం 102 బస్సులు ఉన్నాయి. అందులో ప్రైవేటువి 26, డిపార్ట్‌మెంట్‌వి 76 సర్వీసులు ఉన్నాయి. డిపో పరిధిలో 72 షెడ్యూల్ రూట్లు ఉండగా.. రోజూ సగటున వేల మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాం.

ప్రస్తుతం డిపో ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది?

అనేక ఏళ్ల నుంచి డిపో నష్టాల్లోనే నడుస్తోంది. అయితే 2015-16లో రూ.13.34కోట్లుగా ఉన్న నష్టాన్ని 2016-17 నాటికి రూ.10.53కోట్లకు తగ్గించ గలిగాము.

డిపో ఎప్పుడైనా లాభాల్లో ఉందా?

1986లో ఏర్పడిన డిపోలో ఇప్పటి వరకు ఒక్కసారి మాత్రమే (1998)లో కొద్దిగా లాభాల్లో ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. కానీ పూర్తి సమాచారం అందుబాటులో లేదు.

రాష్ట్ర విభజన అనంతరం ఆర్టీసీలో ఏమైనా మార్పులు వచ్చాయా?

సహజంగా డిపోల సంఖ్య తగ్గడం వల్ల యాజమాన్యం పర్యవేక్షణ పెరిగింది. దీనికి తోడు సొంత రాష్ట్రం అన్నభావనతో ఉన్న సిబ్బంది పనిలో కూడా జవాబుదారీతనం పెరిగింది. ఇది సంస్థకు బలోపేతం చేస్తుంది.

అలంపూర్‌లో డిపో ఏర్పాటు ఎంత వరకు వచ్చింది?

ఇది ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయం. డిపో ఏర్పాటు చేయలేకపోయినా అలంపూర్ చౌరస్తాలో ప్రత్యేక నిర్వాహణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరాం.

దాని వల్ల డిపోకు ఏరకంగా ఉపయోగం?

అలంపూర్ తాలుకాలోని గ్రామాలకు వెళ్లాల్సిన బస్సులన్నింటినీ అక్కడే ఉంచడం వల్ల డిపోపై ఇందనభారం తగ్గుతుంది. దీని వల్ల డిపో ఆర్థికంగా బలపడుతుంది. దాని వల్ల మరొకొన్ని బస్సుల సంఖ్యను పెంచడం, మరిన్ని ఎక్కువ రూట్లలో సర్వీసులను నడపడం వల్ల ప్రయాణికులకు సౌకర్యం పెరుగుతుంది.

అథ్లెటిక్ ఆణిముత్యం ఉస్మాన్

● తన అన్న స్ఫూర్తితో క్రీడల వైపు మొగ్గు
● నేషనల్ షాట్‌పుట్‌లో గోల్డ్‌మెడల్
● ఐదు ఈవెంట్లలో అద్భుత ప్రతిభ
● 15.86 మీటర్ల షాట్‌పుట్‌తో ఆల్‌టైం రికార్డు



వాలీబాల్ డివిజన్ చాంపియన్ షిప్ సాధించిన జట్టులో ఉస్మాన్ (ఫైల్)



గద్వాల కబడ్డీ జట్టు మహబూబ్‌నగర్ విన్నర్స్ జట్టులో ఉస్మాన్ (ఫైల్)

గద్వాల అర్బన్: రంగం ఏదైనా రాణింపునకు కావాల్సింది పట్టుదల, కఠోర శ్రమ, క్రమశిక్షణ, నిరంతర సాధన ఒక్కటే మార్గమనేందుకు గద్వాల పట్టణానికి చెందిన క్రీడాకారుడు సీ.ఉస్మాన్ నిలువెత్తు సాక్ష్యం. ఉమ్మడి కుటుంబంలో సభ్యుడిగా నలుగురు అన్నల తమ్ముడిగా ఉన్న ఉస్మాన్ తన అన్న శేఖర్ (వ్యాయామ ఉపాధ్యాయుడు)బాటలోనే మొదట ఫుట్‌బాల్ ఆటతో క్రీడల వైపు అడుగేశారు. 6వ తరగతి నుంచి క్రీడలపై మక్కువను పెంచుకున్నారు. ఫుట్‌బాల్‌పై మంచి పట్టు సాధించిన ఉస్మాన్ తన దృష్టిని పరుగుపందెం, షాట్‌పుట్, జావలింగ్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్, కబడ్డీ, వాలీబాల్ వంటి అథ్లెటిక్స్ వైపు మళ్లించారు. అందులో రాణించేందుకు కఠోరంగా నిరంతర సాధనతో తొలి ప్రయత్నంలోనే జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచారు.

ఐదు చాంపియన్ షిప్‌లు

1972లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలో పాల్గొన్న ఉస్మాన్ ఐదు ఈవెంట్లలో ఛాంపియన్ షిప్‌ను దక్కించుకున్నారు. అనంతరం కేరళలోని క్యూలామ్‌లో నిర్వహించిన నేషనల్స్ అథ్లెటిక్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్నారు. అదేవిధంగా పంజాబ్‌లోని పటియాలలో ఏపీ జట్టు తరఫున పాల్గొన్న ఉస్మాన్ తన జట్టును జాతీయ స్థాయి పోటీలో రెండవ స్థానం నిలపడంలో కీలక ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వీటితో పాటు బెంగళూరు, కళకత్తాలో నిర్వహించిన వాలీబాల్ నేషనల్స్ అథ్లెటిక్స్ పోటీలలోను, గోవాలో నిర్వహించిన ఫుట్‌బాల్ నేషనల్స్‌లో పాల్గొని తన ప్రతిభతో నిర్వాహకులను అబ్బుర పరిచారు. తిరిగి 1977లో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన స్టేట్‌లెవల్‌లో ఛాంపియన్ షిప్‌ను దక్కించుకున్న ఉస్మాన్ వ్యక్తిగత అథ్లెటిక్స్ నేషనల్స్ విభాగంలో నిర్వహించిన పరుగుపందెంలో 100 మీటర్ల కొత్త రికార్డు సృష్టించారు. అదేవిధంగా షాట్ పుట్‌లో 15.86 మీటర్ల రికార్డును సృష్టించారు. ఈ రికార్డులను ఇప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ అథ్లెటిక్ కూడా బ్రేక్ చేయలేక పోవడం విశేషం. ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన వ్యక్తిగత అథ్లెటిక్ పోటీల్లో జాతీయ స్థాయి పరుగుపందెంలో సిల్వర్ మెడల్, షాట్‌పుట్‌లో 16.17విసిరి గోల్డ్ మెడల్ సాధించి క్రీడారంగంలో గద్వాల కీర్తిని దేశానికి చాటారు. అయితే 1982లో ఢిల్లీలో జరిగిన ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోవడం తనకు ఆవేదనను మిగిల్చిందని ఉస్మాన్ అంటున్నారు. ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనేందుకు కోసం 15 రోజుల పాటు బెంగళూరులో నెల రోజులు పటియాల(పంజాబ్), మరో నెల రోజులు ఢిల్లీలో ఉండి శిక్షణ పొంది తగిన అర్హత ఉన్నా రాజకీయ కారణాలతో అవకాశాన్ని పొందలేకపోవడం జీవితంలో చేదు అనుభవంగా మిగిలిందని చెబుతున్నారు. అదే సమయంలో 30 ఏళ్ల వ్యాయామ ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ పొందిన అనంతరం 2015లో ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్‌గా సొంత రాష్ట్రంలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం తీపి గుర్తుగా మిగిలిందని ఆయన పేర్కొంటున్నారు.



1977లో ఎల్‌బీ స్టేడియంలో 100 మీటర్ల రన్నింగ్ చేస్తూ ..

కష్టపడే తత్వాన్ని అలవరుచుకోవాలి



క్రీడల్లో రాణింపునకు నిరంతర సాధనతో పాటు కష్టపడే మనస్తత్వం ఉండాలి. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో క్రీడలను తప్పని సరిచేయాలి. దురలవాట్లకు బానిసలవుతున్న యువతను క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకునేలా ప్రభుత్వం కొత్త క్రీడాపోస్టులను ఏర్పాటు చేయాలని, అలాగే అందుకు తగిన ఆటస్థలాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలి. దేహదారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి క్రీడలను మించి మార్గం మరొకటి లేదన్న సత్యాన్ని అందరూ గ్రహించాలి.

-ఉస్మాన్

అన్న తోడ్పాటు, గురువు మార్గదర్శకంతోనే..

ఫుట్‌బాల్ క్రీడాకారుడిగా పట్టణంలో మంచిపేరు తెచ్చుకున్న తన అన్న శేఖర్ ప్రోత్సాహంతోనే క్రీడల్లోకి అడుగు పెట్టిన శేఖర్ ఆయన ఇచ్చిన శిక్షణతోనే క్రీడల్లో నైపుణ్యాన్ని పొందారు. అలాగే కళాశాల ఫిజికల్ ఎడ్యుకేష్ డైరెక్టర్ హన్మంతరావు ఇచ్చిన శిక్షణ ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో ఎదుగుల సాధించారు.

30 ఏళ్లు వ్యాయామ ఉపాధ్యాయుడిగా

1984లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ఉస్మాన్ 30 ఏళ్ల వృత్తి జీవితంలో ఎందరో విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేశాడు. ఉస్మాన్ తో వ్యాయామ శిక్షణ పొందిన అనేకమంది రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి అనేకసార్లు నేషనల్స్‌లో పాల్గొని గురువుకు తగ్గ శిష్యులు అని నిరూపించుకున్నారు. 2014లో ఉద్యోగ విరమణ చేసిన ఉస్మాన్ ఇప్పటికీ తన వద్దకు వచ్చే క్రీడాకారులకు మెళకువల ఇస్తూ క్రీడపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు.

ఉండవల్లిలో మోస్తరు వర్షం

ఉండవల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో పలు కాలనీలలో ఇళ్ల ముందు రోడ్డుపై వర్షపునీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కాగా వర్షం రాకతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పంటలు ఎండుముఖం పడుతున్న తరుణంలో వర్షం రాక రైతుల్లో ఆనందాన్ని నింపింది.



ఉండవల్లిలోని మైనార్టీ కాలనీలో ఇళ్ల ముందు నిలిచిన వర్షపు నీరు

విశేష పూజలకు ప్రసిద్ధి లక్ష్మీనృసింహాలయం

ఆధ్యాత్మికం

గద్వాల అర్బన్: గద్వాల పట్టణంలోని పెద్ద అగ్రహారం అహోబిలమఠం లక్ష్మీ నృసింహస్వామి ఆలయం విశేష పూజలకు ప్రసిద్ధి. ఇక్కడ పాంచరాత్రాగము పద్ధతిలో పూజాధికాలు నిర్వహిస్తారు. ఆలయంలో వచ్చే నెలలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏటా ఉత్సవాలు అహోబిలమఠం 46వ జీయర్‌స్వామి పర్యవేక్షణలో ఆలయ ఉత్సవాలు, పూజ కైంకర్యాలు జరుగుతు న్నాయి. ప్రతి నెల స్వామి నక్షత్రం రోజున మాసకల్యాణాన్ని ఆలయంలో ఘనంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని ఆలయ అర్చకులు కుర్వం త్రివిక్రమాచార్యులు తెలిపారు. ఆలయం సుమారు 2ఎకరాల సువిశాల ప్రాంగణంలో నిర్మించాల్సి ఉన్నదని, త్వరలో ఆలయంలో కుడివైపున కల్యాణ మండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.



పూలందుకుంటున్న స్వామివారు

ఐక్యంగా పోరాడితేనే సీసీఎస్ రద్దు సాధ్యం

● సుదర్శన్ , యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి

లీడర్ వాయిస్



గద్వాలఅర్బన్: ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలన్నీ ఏకమై సంఘటితంగా పోరాడితేనే సీపీఎస్ విధానం రద్దు సాధ్యపడుతుందని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుదర్శన్ అన్నారు. ఏకీకృత సర్వీస్ సాధించుకునేందుకు చేసిన పోరాటాన్ని అన్ని సంఘాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు లేరన్న సాకుతో ప్రభుత్వం బడులను మూసి వేయకుండా వాటిల్లో సౌకర్యాలు పెంచి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ రాష్ట్రపతి ఆమోదం లభించినందున పదోన్నతులు సత్వరం పూర్తి చేయాలని, ఇందుకు దసరా సెలవులను గడువుగా ఎంచుకోవాలని చెప్పారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 223జీవోను రద్దు చేసి అర్హులైన ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్‌లుగా పదోన్నతులు కల్పించాలని ఆయన సర్కార్‌ను కోరారు.

పంపిణీ చేయక ముందే గొర్రెలు మృతి

- వందకు పైగా ఒకే వాహనంలో ఊపిరాడక మృతి
- వద్దంటున్నా వినని డాక్టర్ భువనేశ్వరి



మృతి చెందిన గొర్రెలు

మానవపాడు: సీఎం కేసీ ఆర్ ప్రవేశ పెట్టిన గొర్రెల పం పిణీ పథకం క్షేత్ర స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా పంపిణీకి ముందే పలు గొర్రె లు మృత్యువాత పడుతు న్నా యి. చనిపోయిన గొర్రెలకు ఎవరు బాధ్యత వహించాలో, అవి ఎవరికి చెందినవిగా గుర్తించాలన్న సందిగ్ధం నెల కొంది. మండలంలో నెలన్నర క్రితం లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొదటిసారిగా శుక్రవారం 13 యూని ట్లు మంజురు చేశారు. వీటిని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా నుంచి కొనుగోలు చేశారు. అయితే 13 యూనిట్ల గొర్రెలు, యూనిట్‌కు 21చొప్పున మొత్తం 104 గొర్రెలను ఒకే వాహనంలో తరలించేందుకు ఏర్పాటు చేశారు అధికారులు. అయితే ఊపిరాడక చనిపోతాయని చెప్పినా అధికారులు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. అన్నట్లుగానే మానవపాడు చేరుకునే లోపే 8 గొర్రెలు చనిపోగా మరో 15 గొర్రెలు గాయలపాలయ్యాయని రైతులు పేర్కొన్నారు. ఈ విషయమ్మై పశువైద్యాధికారి భువనేశ్వరికి తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చనిపోయిన వాటికి ఎవరు బాధ్యులని రైతులు అంటున్నారు.

నేడు సైన్స్ గది ప్రారంభం

ఇటిక్యాల రూరల్: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థి అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీసు వెంకటస్వామి రూ.5లక్షల వ్యయంతో నిర్మించిన సైన్స్ గదిని శనివారం ఉదయం 10గంటలకు ప్రారంభించినున్నట్లు ఇన్X చార్జి ప్రధానోపాధ్యాయుడు బౌద్ధరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి ఏఎస్పీ వెంకటస్వామి హాజరవుతారన్నారు. ప్రాథమిక విద్యను ఈ పాఠశాలలోనే అభ్యసించి ఉన్నతస్థానాన్ని అధిరోహించిన ఏఎస్పీ వెంకటస్వామి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలకు విద్యాభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

దిగుబడి దిగులు

- నట్టేట ముంచిన నాసిరకం విత్తనాలు
- ఊడలు తప్పా కాయల్లేని వేరుశనగ
- జిల్లాలోని 15 వేల ఎకరాల్లో ఇదే పరిస్థితి
- ఆందోళన చెందుతున్న రైతులు



కాయలు లేని పంటను చూపుతున్నరైతులు



గుడెందొడ్డి ప్రాంతంలో సాగు చేసిన వేరుశనగ పంటను తెంచిన దృశ్యం

(ఆంధ్రజ్యోతి, గద్వాల): జిల్లాలో ఆశించిన స్థాయిలో వేరుశనగ దిగుబడులు పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాలో 15 వేల ఎకరాల్లో వేరుశనగ సాగైనట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. వేరుశనగ విత్తనాలు ఆ సమయంలో వ్యవసాయ శాఖ నుంచి అందకపోవడంతో రైతులు వివిధ ప్రాంతాల్లో కొనుగోలు చేసి సాగు చేశారు. అయితే పంట ఏపుగా పెరిగిందే తప్పా ఆశించినస్థాయిలో కాయ రాలేదు. మొక్కకు 40 నుంచి 50 కాయలు ఉంటే అందులో 5 నుంచి 10 మాత్రమే కాయలయ్యాయి. మిగిలినవన్నీ పాలబుడ్డలుగానే ఉన్నాయి. ధరూర్ మండలం గుడెందొడ్డి గ్రామంలో చాలా మంది రైతులు కాటన్X సీడ్ సాగు కంటే ముందు వేరుశనగ సాగు చేస్తారు. ఈ క్రమంలో చాలా ఎకరాల్లో ఇలాంటి వేరుశనగ కాయలే రావడంతో దిగుబడి సగానికి సగం తగ్గిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

విత్తనాల వల్లే ఇబ్బంది

జిల్లాలో చాలా మంది రైతులు వేరుశనగ విత్తనాలను బ్రాండెడ్ కంపెనీలకు బదులు పలు రకాలైన నాసిరకం వేరుశనగ విత్తనాలను కొనుగోలు చేశారు. ప్రతి సంవత్సరం రబీ, ఖరీఫ్‌లో వ్యవసాయ శాఖ సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు ఇస్తారు. కాని మధ్యంతరంగా సాగయ్యే వేరుశన గకు విత్తనాలు ఆశించిన స్థాయిలో లభించక పోవడంతో చాలా మంది రైతులు ఎక్కడ దొరికితే అక్కడ కొనుగోలు చేసి సాగు చేశారు. మామూలుగా ఎకరానికి పది క్వింటాళ్ల మేరకు దిగుబడులు వస్తాయి. కానీ ప్రస్తుతం అమ్మకానికి వచ్చే వేరు శనగ కాయ మాత్రం రెండు, మూడు క్వింటాళ్ల మినహా అధికంగా వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు.

పంట తీయడానికీ కష్టాలే..

ఇదే గుడెందొడ్డి గ్రామంలో వేరుశనగ పంటను తీయడానికి కూడా కరెంట్ కష్టా లు మొదలయ్యాయి. వేరుశనగ తీయాలంటే ముందుగా నీరు పెట్టాల్సిన అవసరం ఉంది. గుడెందొడ్డి గ్రామంలో సాగైన వంద ఎకరాల వేరుశనగకు విద్యుత్X అందించే ట్రాన్X్స్ఫార్మర్ కాలిపోయింది. వారం రోజులుగా ట్రాన్X్స్‌కో అధికారుల చుట్టు తిరిగినా ఫలితం లేదు. ట్రాన్X్స్ఫార్మర్‌కు రూ.10 వేలు చెల్లిస్తే కొత్త ట్రాన్X్స ఫార్మర్‌ను పెడ తామని కిందిది ట్రాన్X్స్‌కో సిబ్బంది అనడంతో రైతులు అంత పెట్టుబడులు పెట్టలేక స్వయంగా ట్రాన్X్స ఫార్మర్‌ను వారే విప్పుకుని వెళ్లి మరమ్మతులు చేయించుకుంటున్నారు.

నష్టమే తప్ప లాభం లేదు



వేల రూపాయల పెట్టుబడులు పెట్టి నాకున్న మూడు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశాం. ప్రస్తుతం పంట చేతికి రావడంతో పంటను తీసే పనిలో ఉన్నాం. అయితే పైరును తీసి చూస్తే దిగుబడి సగం కూడా రాలేదు. నకిలీ విత్తనాల వల్లనే ఇలా జరిగిందని భావిస్తున్నా. ప్రభుత్వం మమ్మలను ఆదుకొని నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి.

- గోవిందు, రైతు, గుడెందొడ్డి గ్రామం

నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేద్దాం

అయిజ: గురుకుల పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి కృషి చేద్దామని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ ఫ్లారెన్స్ రాణి అన్నారు. అయిజలోని గురుకుల పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ భవనాలు లేని పాఠశాలలకు సొంతభవనాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వ వసతులను వినియోగించుకుని విద్యార్థులు చక్కగా చదువుకుని తమ భవిష్యత్‌ను తీర్చి దిద్దుకోవాలని సూచించారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. తర్వాత విద్యార్థులకు రుబెల్లాపై అవగాహన నిర్వహించారు. 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాలలోపు వయసు గల పిల్లలకు టీకాలు వేయాల్సి ఉందని వివరించారు. ముందస్తు టీకాలు వేయటం వలన వ్యాధులు రాకుండా అరికట్ట వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి వైద్యులు మాలకొండయ్య, స్వరూపారాణి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సాంఘిక గురుకుల సంక్షేమ శాఖ రీజనల్ కోఆర్డినేటర్

సబ్సిడీకి స్వస్తి

- దశల వారీగా గ్యాస్‌పై రాయితీ ఎత్తివేసేందుకు కేంద్రం నిర్ణయం
- నెలకు రూ.4 చొప్పున తగ్గింపు
- జిల్లా ప్రజలపై నెలకు రూ.1.35 లక్షల భారం
- ఆందోళనలో సామాన్య, మధ్య తరగతి ప్రజలు

గద్వాల: జోగుళాంబ గద్వాల జిల్లాలో ఏడు గ్యాస్ డీలర్ షిప్‌లు ఉన్నాయి వీటి పరిధిలో 1,06,211 గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నాయి. ఇందులో 35,008 దీపం గ్యాస్ కనెక్షలు ఉన్నాయి. నెలకు 33,780 గ్యాస్ సిలిండర్లు సబ్సిడీతో వినియోగదారులకు చేరుతున్నాయి. అయితే గ్యాస్ సిలిండర్‌కు ఇస్తున్న రాయితీని ప్రతి నెలా రూ.4 చొప్పున తగ్గిస్తూ మార్చి నాటికి పూర్తిగా ఎత్తివేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇలా ప్రతి నెలా రూ.4 తగ్గిస్తే జిల్లా ప్రజలు వాడుతున్న గ్యాస్ సిలిండర్లపై నెలకు రూ. 1,35,120 భారం పడనుంది. ఇప్పటికే ఏటా 12 సిలిండర్లు మాత్రమే సరఫరా చేస్తోంది. 13వ సిలిండర్ కావాలంటే పూర్తి ధర చెల్లించి సిలిండర్‌ను పొందాల్సి ఉంటుంది. గత జూలైలో (14.5 కేజీల) సిలిండర్ ధర రూ. 630 కాగా రూ.132 రాయితీ వినియోగదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతోంది. ఈ లెక్కన వినియోగదారుడు గ్యాస్ సిలిండర్‌కు రూ.498 మాత్రమే చెల్లించినట్లవుతుంది. కాగా ప్రభుత్వం గ్యాస్ రాయితీ మొత్తాన్ని పూర్తిగా ఎత్తివేస్తే పూర్తి ధర అంటే రూ.630 చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. గ్యాస్ డీలర్ల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం నెలకు 33,780 గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారు. ప్రభుత్వం ఒక వేళ రాయితీని పూర్తిని ఎత్తి వేస్తే జూలై నాటి గ్యాస్ ధరల ప్రకారం నెలకు రూ.44,58,960 రాయితీని కోల్పోతారు. అంటే ఏడాదికి రూ.5,35,07,520 అన్న మాట.

పేదలను ఇబ్బందులకు గురి చేయరాదు



పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నిర్ణయాలు తీసుకోరాదు. గ్యాస్ మీద ప్రభుత్వం భరిస్తున్న భారాన్ని పేద ప్రజల మీద పడకుండా చూడాలి. ఇప్పటికే ప్రభుత్వం చాలా రాయితీలను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకునేందుకు గాను గ్యాస్ రాయితీని ఎత్తివేసే నిర్ణయాన్ని తీసుకుంటోందని భావన ప్రజల్లో ఉంది. నెల నెలా గ్యాస్ ధరలను నియంత్రణ చేయడం హర్షించదగ్గదే అయినా పేద ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకోవాలి.

- నామాల జ్యోతి, మాజీ కౌన్సిలర్

కేటీదొడ్డి: మండల పరిధిలోని నం దిన్నె గ్రామంలో ఏఈఓ మానస, సర్పంచX చిన్నభీమరాయుడు మూడవ విడత హరితహారం కార్యక్రమంలో భా గంగా ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఐదు నుంచి పది మొక్కలు నాటి వా టిని సంరక్షించాలని అన్నారు. భ విష్య త్తు తరాల భద్రతకై మొ క్కలు నా టాలని వారు పిలుపునిచ్చారు. అ లాగే ఈర్లబండ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, టీసీ నవీX , రైతులతో టేకు మొక్కలను నాటించారు. మహదేవ్, రైతులు పాల్గొన్నారు.

ఆ రెండు...

కోర్సులు వచ్చేనా..?



బీసీ కమిషనX సభ్యుడికి వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామ స్వరాజ్యం సంస్థ అధ్యక్షుడు రాజుసాగర్ తదితరులు (ఫైల్)

- బైపీసీ, ఎంపీసీ కోర్సుల కోసం విద్యార్థుల ఎదురుచూపులు
- రెండు గ్రూపులతోనే నెట్టుకొస్తున్నవైనం
- గ్రూపులు మంజూరు చేయాలని విద్యార్థుల విజ్ఞప్తి

గట్టు:అక్షరాస్యతలో వెనుకబడిన గట్టు మండలంలో విద్యాభివృద్ధికి తీసు కుంటున్న చర్యలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో అందు బాటులోకి రావడం లేదు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొంటున్నా సౌ కర్యాల కల్పన మాత్రం అరకొరగానే ఉన్నాయి. రూ.కోట్లు వెచ్చించి జూనియర్ కళాశాల భవ నం నిర్మించి విద్యార్థులకు అందుబా టులోకి తెచ్చారు. కాని కళాశాల ప్రధానమైన కోర్సులు లేకపోవడంతో విద్యార్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గట్టు ప్రభుత్వ జూనియర్ కళా శాలలో కేవలం హెచX ఈసీ, సీఈసీ గ్రూపులు మాత్రమే ఉన్నాయి. ఇందులో హెచX ఈసీ మొ దటి సంవత్సరంలో 27 మంది విద్యార్థులు సీఈసీ మొదటి సంవత్సరంలో 30 మంది విద్యార్థులుండగా, రెండవ సంవత్సరం హెచX ఈసీలో 20 మంది విద్యార్థులు, సీఈసీ రెండ వ సంవత్సరం విద్యార్థులు 27మంది ప్రస్తుతం కళాశాలలు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ప్రధానంగా బైపీసీ, ఎంపీసీ గ్రూపులలో చేరడానికి విద్యార్థులు అధిక శ్రద్ధ కనబ రుస్తా రు. కాని గట్టు జూనియర్ కళాశాలలో ఈ రెండు కోర్సులు లేకపో వడంతో గ్రామీణ ప్రా ంత విద్యార్థులు గద్వాల,వనపర్తి పట్ట ణాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక పరిస్థితుల లేమితో కొంత మంది విద్యా ర్థులు అంతదూరం వెళ్లి చదువుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారు. కోర్సులు ప్రవేశపెట్టా లని ఇక్కడి విద్యార్థులు, విద్యార్థి సంఘాల వారు ఉన్న తాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా కోర్సుల ప్రవేశం గురించి పట్టించు కునే నాథు డు కరువ య్యారని పలువురు విద్యార్థులు ఆంధ్రజ్యోతితో వాపోయారు. గురు వారం గట్టుకు వచ్చిన రాష్ట్ర బీసీ కమిషనX సభ్యుడి దృష్టికి గ్రామ స్వ రాజ్యం సంస్థ అధ్యక్షుడు రాజుసాగర్ వినతి పత్రం ఇచ్చాడు. మాట్లాడుతానని హామీ ఇచ్చాడు.

● ఇక వచ్చే అకాడమిక్‌లోనే

ప్రస్తుతంవిద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఇక ఈ సంవత్సరం ఈ రెండు గ్రూపులు వచ్చే అవకాశం లేదు. ఇప్పటికే ఈ రెండు కో ర్సులలో చేరాలనుకునే విద్యార్థులు వివిధ పట్ట ణాలకు వెళ్లి కోర్సులలో చేరిపోయారు. మరలా వచ్చే అకాడమిక్‌లో ఈ రెండు కోర్సులు ప్రవే శపెట్టాల్సింది ఉంది. గత సంవత్సరంలోనే నేత లు కాని, జిల్లా అధికారులు కాని గట్టిగా శ్రద్ధ పెట్టి ఉంటే ఈ సంవత్సరం ఈ కోర్సుల ప్రా రంభమయ్యే ఉండేవన్న భావనను వి ద్యార్థు లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతి నిధులు, అధికారులువ చ్చే అకాడమిక్‌లోనైనా ఈ రెండు కోర్సులు విద్యార్థులకు అందుబా టులో ఉండే విధంగా కృషి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

● ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నది: శశిధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్

గట్టు జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ప్రవేశపెట్టాలని ఇప్పటికే ఇం టర్ కమిషనర్ దృష్టిలో ఉన్నది. వచ్చే అకా డమిక్‌లో ఈ రెండు కోర్సులు గట్టు కళాశాలకు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి. మా త రపున గ్రూపుల ప్రవేశం కొరకు ఉన్నతా ధికారులకు విన్నవించాము.

ఇంటర్వ్యూ

రైతులు సూచనలు పాటించాలి

● వ్యవసాయ అధికారి భాస్కర్‌రెడ్డి



గట్టు: రైతులు ప్రస్తుత ఖరీఫ్ పంటల సాగుపై సస్యరక్షణ చర్యలు తీసు కునే విధా నంలో రైతులు వ్యవసాయఅధికా రులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధి కారి భాస్క ర్‌రెడ్డి కోరారు. ఖరీఫ్ పంట సా గు వంటి అంశాలపై ఆంధ్ర జ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలోపలు విషయాలు వెల్లడించారు.

ప్రస్తుతం ఖరీఫ్ పంటల పరిస్థితి ఎలా ఉంది?

ప్రస్తుతం ఖరీఫ్ పంటలకు వర్షాలు సక్ర మంగా పడకపో వడంతో ఎండుముఖం పట్టాయి. పదహైదు రోజులు ఇలాఏ కొన సాగితే పంటలు పరిస్థితి ఇబ్బందికరం. ప్ర ముఖంగా గొర్రువరికి కోలుకోలేని దెబ్బ పడుతుంది.

ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం ఎంత?

మండలంలో మొత్తం 19433 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో గొర్రువరి 3271 ఎకరాల్లో సాగయ్యింది.

వర్షాపాత నమోదు వివరాలు ఎలా ఉన్నాయి?

జూలై మాసంలో 94మిల్లిమీటర్ల వర్షం పడాల్సి ఉండగా, ఇప్పటి వరకు 65 మిల్లి మీటర్ల వర్షం మాత్రమే పడింది. 32శాతం తక్కువ వర్షాపాతం నమోదు అయ్యింది. దీంతో ఖరీఫ్ పంటలకు సరైన వర్షం అందలేదు.

మండలానికి జింకు ఎంత వచ్చింది?

మండలానికి ఆరు టన్నుల జింకు మం జూరయింది. రైతులు రూ.293కు పది కేజీ ల జింకు ఇవ్వబడుతుంది. రైతు లు శనివా రం మధ్యాహ్నం పాసుబుక్కు జిరాక్సుతో పాటు దర ఖాస్తును తీసుకుని రావాలి. నేటి నుంచి పంపిణీ చేస్తాం.

తల్లిపాలే శ్రేష్ఠమైనవి



బల్గెరలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న జడ్పీటీసీ బాసుశ్యామల

గట్టు: పుట్టిన పిల్లలకు తల్లిపాలే పట్టించాలని తల్లిపాలే పిల్ల లకు శ్రేష్ఠమైనవని జడ్పీటీసీ బాసుశ్యామల హన్మంతు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బల్గెర గ్రామంలోని అంగనX వాడీ కేం ద్రాలలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి జడ్పీటీసీ హాజరయ్యారు. తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పిం చారు. తల్లిపాలల్లో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని చెప్పా రు. తల్లులు డబ్బాపాలు పట్టించవద్దని సూ చించారు. ఈ కార్యక్ర మంలో అంగనX వాడీ కార్యకర్తలతో పాటు సర్పంచX సామేలు, పం చాయతీ కార్యదర్శి రమేష్‌గౌడు, బల్గెర హన్మంతునాయుడు తది తరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



మాచర్లలో మాజీ సర్పంచX వరలక్ష్మీ ఇంటిలో వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

గట్టు: శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆయా గ్రామాలలో వరలక్ష్మీ వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఇళ్లల్లో అలంకరణ చేసి వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు.అర్చకుల చేత ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించి అమ్మ వారికి నైవేద్యాలు సమర్పి ంచారు. ఈ సం దర్భంగా గ్రామాలలో శ్రావణశోభ సంతరించుకుంది.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

ధరూర్: మండల కేంద్రంలోని మన గ్రోమోర్, తదితర ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారి భవాని తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపులలోని స్టాక్ బోర్డులు, రికార్డులను తది తర వాటిని ఆమె పరిశీలించారు. ఏవైనా నకిలీ ఎరువులు, నకిలీ క్రిమిసంహారక మందులు త దితర వాటిని విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రోజు వారిగా ఎరువుల రేట్లను స్టాక్ బోర్డుపై పొందుప ర్చాలని తెలిపారు. ఏఈ ఓలు నర్సింహులు, జోషి, పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

కల్లుగీత కార్మిక సంఘం ఏర్పాటు



నియామక పత్రం అందజేస్తున్న గజేంద్రగౌడు

గట్టు: తెలంగాణ తెలుగునాడు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.గజేంద్రగౌడు ఆధ్వ ర్యంలో గట్టు మం డల కమిటీని శుక్రవారం ఎన్ను కున్నారు. మండల తెలుగునాడు కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఇందు వాసి ఈ.శివన్నగౌడు, ఉపాధ్యక్షునిగా వెంకటేష్ గౌడు, ప్రధాన కార్య దర్శిగా బోయలగూడెం వెంకన్నగౌడు, కార్య దర్శులు నర్సి ంహాగౌడు,ప్రచార కార్యదర్శిగా చిన్నోను పల్లినా గప్ప గౌడు, కోశాధికారిగా అంతంపల్లి హన్మం తుగౌ డుతో పాటు కార్య వర్గ సభ్యులుగా ఎన్నుకున్నా రు.ప్రవీX , నాగ రాజు, సూర్యకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ

గట్టు: మండల పరిధిలోని గొర్లఖాX దొడ్డి గ్రామంలో శుక్రవారం నీల కంఠేశ్వరస్వామి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమంలో జడ్పీటీసీ బాసుశ్యామల హన్మ ంతు పాల్గొన్నారు.ఈ ఆలయంలో గణపతి, శివలింగ, పార్వతీ, నంది విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాలకు హాజరైన జడ్పీటీసీ స్థానిక సర్పంచX శాలువాతో సన్మానించారు. అనం తరం ధ్వజస్తంభం దగ్గర పూజలు నిర్వహి ంచారు. ఈకా ర్యక్రమంలో బల్గెర హన్మంతునాయుడు, మాజీ సర్పంచX బొజ్జయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ నియామకం

గట్టు: ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్‌ను నియమించింది. ఇదే కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న శశిధ ర్‌రెడ్డిని రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా నియ మిం చారు. ఇంత వరకు భూత్పూర్‌లో లెక్చ రర్‌గా పనిచేస్తున్న భీమసేన ఇంఛార్జీగా వ్య వహరించారు. ఈ మేరకు శశిధర్‌రెడ్డి ప్రిన్సి పల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

డిమాండ్లు నెరవేర్చాలి

గట్టు: రాష్ట్ర అకౌంటెంట్స్ ఆపరేటర్ల యూనియనX పిలుపు మేరకు సమాఖ్య ఉద్యోగులు సమ్మెకు దిగుతున్నారు. ఈ మే రకు శుక్రవారం మండల ఐకెపి కార్యాల యంలో యూనియనX జిల్లా కార్యదర్శి మహే ష్, సభ్యులు రంగమ్మ, ఏపీఎం భీమన్నలకు అందజేశారు. 16 నుంచి సమ్మె చేయడానికి యూనియనX నిర్ణయించిం దన్నారు. గత 12 సంవత్సరాలుగా పనిచేస్తు న్న మమ్మల్ని ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కనీస వేతనం రూ.18500, ఆరోగ్య బీమా, ఆరోగ్య కార్డులు, ప్రసూతి సెలవులు, అల వెన్సులు మంజూరు వంటి డిమాండ్లు నెరవే ర్చాలన్నారు. అంత వరకు సమ్మెను విజయ వంతం చేద్దామని ఉద్యోగులు కోరారు.

భూ కబ్జాదారుల

ఆగడాలను అరికట్టాలని వినతి



ధర్నా చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

వనపర్తి: జిల్లాలో పెరుగుతున్న భూ కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలని వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ నిరంజన్ రావుకు వినతి పత్రం అందచేశారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మద్దిరాల విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాలలో కొందరు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. పెద్దమందడి మండలం మనిగిల్ల శివారులో సర్వే నెంబర్ 540, 616 వరకు దాదాపు 600 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. గతంలో కూడా ఈ అంశంపై కలెక్టర్‌కు పిర్యాదు చేశామని అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడి పేద దళితులకు పంపిణీ చేయాలని డిమాండు చేశాడు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భాస్కర్, వెంకటేష్, దేవాచారి, సత్యంచారి, చంద్రశేఖర్ యాదవ్, ఎండి. షఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో

మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలి



నూతన కమిటీతో జిల్లా అధ్యక్షులు సైదులు

అచ్చంపేట అర్బన్: ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులుగా రేణుకుమార్, ఉపాధ్యక్షులు రమేష్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులు మల్లేష్, శ్రీకాంత్‌లతో పాటు గర్ల్స్ కన్వీనర్‌గా మౌనిక, కో కన్వీనర్ అనితలతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

-తహసీల్దార్ చంద్రశేఖర్

తాడూరు : ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టుగా గమనించి కొంతమంది తాడూరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి తాడూరు గ్రామానికి చెందిన 4ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనపర్చుకొని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారు. పట్టుబడిన నాలుగు ట్రాక్టర్లకు ఒక్కో ట్రాక్టర్‌కు 3వేల చొప్పున 12,000 రూపాయలు జరిమానా చొప్పున తహసీల్దార్ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎలాం టి పర్మిషన్లు లేకుండా ఎవరైనా ఇసుక తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

తగ్గని మోత భారం

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- అధిక బరువుతో అనారోగ్యం బారిన విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు



అధిక బరువున్న బ్యాగులను మోస్తున్న విద్యార్థులు

వనపర్తి విద్యావిభాగం: విద్యార్థులు కిలోల కొద్ది పుస్తకాలు మోస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని గ్రహించిన ప్రభుత్వం ప్రక్షాళన చర్యలు చేపట్టింది. బ్యాగు బరువును తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు జారీ చేసి రోజులు గడుస్తున్నా ఎక్కడ కూడా బరువు తగ్గిన దాఖలాలు కన్పించడం లేదు. బండెడు పుస్తకాల బరువుతో నడుం వంగిపోతున్న బాల్యానికి ఊరటనివ్వాలని ఆదేశాలు జారీ చేస్తే ప్రైవేట్ పాఠశాలలు భేఖాతర్ చేస్తున్నాయి. జిల్లాల్లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు, మెటీరియల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద దోచుకుంటున్నాయి. వాటిని అరికట్టడంలో జిల్లా విద్యాశాఖ విఫలమైందని చెప్పవచ్చు. విద్యార్థులకు విషయ పరిజ్ఞానం, అవగాహన, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా బోధన కొనసాగించాలని పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించింది. అయితే ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాల్సిన విద్యాశాఖాధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి.

జిల్లాలో 713 పాఠశాలలు..

జిల్లాలో 713 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అందులో 98 వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 536 ప్రభుత్వ పాఠశాలలు, 170కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. చిన్నారులు పుస్తకాల అధిక బరువు మోస్తూ అనారోగ్యం బారిన పడుతున్నారు. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడంలో విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మార్గదర్శకాలు..

- రాష్ట్ర అకాడమిక్ అథారిటీ, ఎస్‌సీఆర్‌టీ నిర్దేశించిన పాఠ్య పుస్తకాలను మాత్రమే ఉపయోగించాలి.
- ఎస్‌సీఆర్‌టీ నిర్దేశించిన పుస్తకాల సంఖ్య దాటరాదు.
- కాన్సెప్ట్‌ని విద్యార్థులు అవగాహన చేసుకునేలా చేయాలి. భావ వ్యక్తికరణకు స్వేచ్ఛ ఇవ్వాలి.
- విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి పాటుపడాలి.
- ఆటలు, కళలు, సాంస్కృతిక విభాగాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించాలి.

తీసుకోవాల్సిన చర్యలు

- ఏ రోజు ఏ పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను తీసుకురావాలో ముందుగానే చెప్పాలి.
- బ్యాగు విద్యార్థికి సౌకర్యంగా ఉండేటట్లు తల్లిదండ్రులు చూసుకోవాలి.
- బరువైన స్కూల్ బ్యాగ్‌ల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు కౌన్సెలింగ్ ఇవ్వాలి.

విద్యార్థులను చూస్తుంటే బాధగా ఉంది



ప్రభుత్వ ఆదేశాలను పాఠశాలలు పట్టించుకోవడంలేదు. విద్యార్థులు అధిక బరువు గల బ్యాగులు మోసుకుంటూ వెళ్తుంటే బాధేస్తోంది. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలను పకడ్బందీగా అమలయ్యేలా తనిఖీలు చేపట్టాలి.

- ఆశన్న

నిబంధనలు పాటించకుంటే చర్యలు



పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ప్రభుత్వ నిబంధనలను దిక్కరిస్తే అలాంటి పాఠశాలపై చర్యలు తీసుకుంటాం. జీవో ప్రకారం అన్ని పాఠశాలల్లో అవగాహన కల్పిం చాం. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం.

సుశీంధర్ రావు, డీఈవో

జీవో ప్రకారం పాఠశాలలు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి



జిల్లా విద్యాశాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలి. విద్యార్థులకు అనవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియర్, నోట్ పుస్తకాలు అంటూ మోయించకుండా చూడాలి. 1, 2వ తరగతి విద్యార్థులు కూడా 4, 5 కేజీల వరకు పుస్తకాల బ్యాగును భుజాన వేసుకొని వెళ్తుంటే బాధగా ఉంది.

- సురేష్

బైక్ ఢీకొని యువకుడి మృతి

దోమలపెంట: బైకుపై ప్రయాణిస్తున్న యువకుడు వేగంగా కరెంట్ స్తంబాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం వటువర్లపల్లి గ్రామానికి చెందిన చిగుర్ల గాలయ్య(22) తన మిత్రులైన రాజు, భాస్కర్‌లతో కలిసి బైక్‌పై గ్రామ సమీపంలో ఉన్న బోరెడ్డిపల్లిబావి చెరువు వద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

వేగంగా వచ్చిన బైక్ అదుపు తప్పి కరెంట్ స్తంబానికి ఢీకొట్టింది. దీంతో గాలయ్య అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వటువర్లపల్లి వైద్య చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మృతుడికి రెండు నెలల క్రితమే తిర్మలాపూర్ గ్రామానికి చెందిన అంజమ్మతో వివాహం అయ్యింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని అమ్రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల

సమస్యల పరిష్కారమే టీఎంయూ లక్ష్యం

టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి

వనపర్తి టౌన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు టీఎంయూ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి ఆర్టీసీ డిపో ముం దు టీఎంయూ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్‌లో ఉన్న 2013 పేస్కేల్ బకాయిలను 50 శాతం ఇప్పించామని ఇతర బకాయిలను బాండ్లరూపంలో ఇప్పించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న 2012 లీవ్ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు ఇప్పించిన ఘనత, మాదేనని అన్నారు. యూనిఫాం బకాయిలు 50 శాతం ఇప్పించామని అన్నారు. మిగతావి కూడా ఈ నెలలో ఇప్పిస్తామన్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు 15 వందల మందికి ఉద్యోగాలు ఇప్పించామన్నారు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం వద్దనుకుంటే గతంలో లక్ష ఇచ్చే వారని దానిని రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. ఆర్టీసీలో



టీఎంయూ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అశ్వత్థామరెడ్డి

కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయించామని అన్నారు. టీఎంయూకు రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం మద్దతు ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చలపతిరెడ్డి, మారయ్య, రాష్ట్ర కార్యదర్శులు మోహన్‌లాల్, వహీద్, జీఎల్ గౌడ్, రవీందర్‌రెడ్డి, డీఎస్ చారీ, కాశీ విశ్వనాథ్, నీలస్వామి, గోపి, డీబీకే రెడ్డి, కృష్ణ, వీఎస్. రెడ్డి, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏసీటీఓ ఇంటిపై ఏసీబీ దాడులు

- **ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా నమోదైన కేసు**
- **ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో ఏసీటీఓ, బంధువుల ఇళ్లల్లో ఏకకాలంలో దాడులు**



తిమ్మాజిపేట మండలం మారెపల్లిలో సురేందర్‌గౌడ్ ఇంట్లో వివరాలు సేకరిస్తున్న ఏసీబీ అధికారులు



జడ్చర్లలో ఏసీటీఓ సురేందర్‌గౌడ్‌తో విచారణ నిర్వహిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్

జడ్చర్ల /(ఆంధ్రజ్యోతి)నాగర్‌కర్నూల్: ఏసీటీఓ బత్తిని సురేందర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఆదాయానికి మించి ఆస్తు లున్నట్లుగా కేసు నమోదు చేసి, ఏసీబీ డీఎస్పీ ప్రభాకర్ నేతృత్వంలో శుక్రవారం జడ్చర్లలో దాడులు నిర్వహించారు. ఏసీటీఓ ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లల్లో 8 బృందాలుగా ఏసీబీ అధికారులు ఉదయం 6గంటల ప్రాంతంలో ఏకకాలంలో దాడిచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ సురేందర్‌గౌడ్ వాణిజ్యపన్నులశాఖ కార్యాలయంలో 1986లో నిజామాబాద్ జిల్లాలో అటెండర్‌గా చేరి పదోన్నతిపై నాగర్‌కర్నూల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా, మహబూబ్‌నగర్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా, ప్రస్తుతం జడ్చర్లలో ఏసీటీఓగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లుగా స్పష్టమైన సమాచారం మేరకు, విచారణ చేపట్టి, కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. జడ్చర్లలో ఏసీటీఓ నివాసం ఉంటున్న ఇంటితోపాటు నూతనంగా నిర్మించిన ఇల్లు, మహబూబ్‌నగర్‌లో కుమార్తె, అల్లుడు నివాసం ఉంటున్న ఇంట్లో, మండలంలోని చెర్లపల్లిలో, నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం మారేపల్లిలో, నాగర్‌కర్నూల్ పట్టణంలోని వియ్యంకుడి ఇంట్లో, నల్గొండ జిల్లా మోతెలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌గౌడ్ ఇంట్లో, జడ్చర్లలోని సీటీఓ కార్యాలయంలో దాడులు నిర్వహించినట్లు వివరించారు. ఈ దాడుల్లో జడ్చర్లలో ఏసీటీఓ సురేందర్‌గౌడ్‌తోపాటు ఆయన భార్య ఇందిర, కుమారుడు శ్రీకాంత్‌గౌడ్, కుమార్తెలకు సంబంధించిన 2 మూడంతస్తుల భవనాలు, 7ఓపెన్‌ప్లాట్లు, 40ఎకరాల వ్యవసాయభూమి, వివిధబ్యాంకుల్లో 8లక్షల,20వేల బ్యాలెన్స్, దాదాపు 6లక్షలపైచిలుకు ఇన్సూరెన్స్ ప్రీమియం, రెండు కార్లు, 1300 గ్రాముల వెండి వస్తువులు, 57తులాల బంగారు ఆభరణాలున్నట్లు గుర్తించామన్నారు. 57తులాల బంగారు ఆభరణాల్లో 27తులాల ఆభరణాలు కోడలికి సంబంధించినవి ఉన్నాయని, ఏసీటీఓకు సంబంధించి 30తులాల బంగారు ఆభరణాలను మాత్రమే లెక్కలోకి తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రస్తుతం గుర్తించిన వాటి వివరాలతో పాటు ఇంకా విచారణ సాగిస్తున్నామన్నారు. కాగా తనపై కావాలనే కొందరు కుట్రపన్ని ఇరికించారని, తన ఆస్థులకు సంబంధించిన అన్ని లెక్కలు ఉన్నాయని ఏసీటీఓ సురేందర్‌గౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ దాడుల్లో ఏసీబీ డీఎస్పీ రవికుమార్, ఇన్‌స్పెక్టర్‌లు రమేశ్ రెడ్డి, మంజుల, వెంకటేశ్, సుదర్శన్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లోని నల్లవెల్లిరోడ్డు నాగర్‌కర్నూల్ మోడల్ స్కూల్ సమీపంలో నివసిస్తున్న సురేందర్ గౌడ్ వియ్యంకుడు రామన్ గౌడ్ ఇంటిలో ఏసీబీ ఇన్ స్పెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. రామన్ గౌడ్ ఇంటిలో లభ్యమైన డాక్యుమెంట్లను పరిశీలించారు. మారెపల్లిలో సురేందర్‌గౌడ్ సన్నిహితుడు చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇంట్లో కూడా తనిఖీలు కొనసాగాయి. ఏసీబీ అధికారులు దాదాపు కోటి రూపాయల ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. ఇంకా వివిధ ఆస్తులకు సంబంధించి డాక్యుమెంట్ల పరిశీలన జరుగుతున్నందున అధికారులు పూర్తి స్థాయి సమాచారాన్ని ఇవ్వడానికి నిరాకరించారు.

పీఆర్ ఈఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

మహబూబ్‌నగర్ క్రైం: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంచాయతీరాజ్ ఈఈ మురళీధర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పద్మావతి కాలనీలోని ఈఈ ఇంట్లో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న కారణంగా జడ్చర్లలోని ఏసీటీఓ బత్తిని సురేందర్‌గౌడ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అందులో భాగంగానే ఆయన అల్లుడైన మురళీధర్‌గౌడ్ ఇంట్లో సోదాలు చేశారు. ఈ సోదాలో సురేందర్‌గౌడ్ ఆస్తులకు సంబంధించినవి ఏమీ దొరకలేదని, అకౌంట్ నెంబర్లు స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

వేధింపులు భరించలేం..!

మహబూబ్‌నగర్ : ఆ అధికారి వేధింపులు భరించలేకపోతున్నాం.. ఫైల్ కదలాలంటే గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది.. చులకనగా మాట్లాడతారు.. మహిళలు అని కూడా చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడతారు.. ఆ అధికారిని కలవడానికి వచ్చిన ఆయన బంధువులు, స్నేహితుల ముందే మహిళా ఉద్యోగులను చులకనగా మాట్లాడతారు.. వారిని రిసీవ్ చేసుకోకుండా ఎక్కువసేపు నిలబెట్టడం వంటి చర్యలు ఎదురవుతున్నాయి... మహిళల ముందు ద్వంద్వార్థాల మాటలతో విసుగు చెందిన ఆ ఉద్యోగులంతా మూకుమ్మడిగా జిల్లా అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు... అందరి ఫిర్యాదులు తీసుకున్న ఆ అధికారి వ్యక్తిగతంగా దర్యాప్తు చేస్తున్నారు... దీనిపై ఉన్నతాధికారులకు నేడోరేపో నివేదిక సమర్పించనున్నారు...

అది జిల్లా పోలీసు కార్యాలయం.. పోలీస్‌బాస్ అక్కడే కొలువుదీరతారు.. ఇక్కడి నుంచి అన్ని స్థాయిల పోలీసు అధికారులకు ఆదేశాలు వెళతాయి... అలాంటి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఓ అదికారి నుంచి వేధింపులు, ఛీత్కారాలు ఎదుర్కొంటున్నారు... జిల్లా అంతటా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చే వారిని మర్యాదగా రిసీవ్ చేసుకొని కూర్చోబెట్టి, మంచినీరు ఇవ్వాలని చెబుతున్న అధికారులు సొంత కార్యాలయంలో పనిచేసే సిబ్బందికే ఇబ్బందులు తప్పని పరిస్థితులు నెలకొనడంతో తలలు పట్టుకోవాల్సి వస్తోంది.

జిల్లా పోలీసు కార్యాలయంలోని పరిపాలనా విభాగంలో పనిచేసే ఓ అధికారి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రెండ్రోజుల క్రితం జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరికి అక్కడ పనిచేసే ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులలో ఉన్న తీవ్రతను గుర్తించిన ఆమె అక్కడ పనిచేసే 22 మంది ఉద్యోగులతో లిఖితపూర్వకంగా ఫిర్యాదులు తీసుకున్నారు. ఇందులో ఆరుగురు మహిళలు కూడా ఉన్నారు.. దాదాపు అందరూ ఆ అధికారికి వ్యతిరేకంగానే ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది.. ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ ఒకట్రెండు రోజుల్లో డీజీపీకి నివేదిక ఇచ్చే అవకాశాలున్నాయి.. ఆయనపై గతంలోనూ ఫిర్యాదులు రాగా 15 రోజుల క్రితం పద్ధతి మార్చుకోవాలని ఎస్పీ మెమో జారీ చేశారు. డీపీఓ కార్యాలయంలో మూడ్రోజులుగా ఇదే విషయం హాట్‌టాపిక్‌గా మారింది..

- షాద్‌నగర్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ జీపీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా అతని పట్ల దురుసుగా వ్యవహరించడంతో ఆ కానిస్టేబుల్ ఎస్పీని కలిసి తన బాధను వ్యక్తపరిచాడు. మహిళా ఉద్యోగులు సంతకాల కోసం వెళితే సంతకాలు చేయకుండా ఒకటికి నాలుగుసార్లు తిప్పుకోవడం, వారిని గంటల తరబడి నిలబెట్టుకోవడంతో ఇక్కడ పనిచేయలేమని ఉన్నతాధికారికి చేసిన ఫిర్యాదులో గోడెళ్ళబోసుకున్నట్లు తెలుస్తోంది. మెడికల్ బిల్లులకు సంబంధించిన ఫైళ్లు టేబుల్‌పైకి వెళితే నేరుగా మెడికల్ బిల్లులు పెట్టుకున్న వ్యక్తికి ఫోన్ చేసి సెటిల్ చేసుకోవడం, రిటైర్డ్ అయిన ఉద్యోగులు తమకు రావలసిన ప్రయోజనాలకు సంబంధించి ఫైల్‌పై సంతకాలకు వెళితే వారిని ఇతర ప్రయోజనాలు ఆశించి సంతకాలు చేయకుండా తిప్పుకోవడం వంటి వేధింపులకు గురిచేయడంతో కొద్దికాలంగా సిబ్బంది తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. తనకు నచ్చిన వారి ఫైల్‌ను వెంటనే పంపిస్తూ, నచ్చని వారి ఫైళ్లను పెండింగ్‌లో పెడతారు. సిబ్బందితో పాటు హోంగార్డ్‌లను అరె, తొరే అంటూ మర్యాద లేకుండా మాట్లాతారని సిబ్బంది వాపోతున్నారు. తనకు వెహికల్ అలాట్ లేకున్నా వెహికల్ కోసం సంబంధిత సెక్షన్ అధికారులపై ఒత్తిడి చేస్తారు. తీరా వెహికల్ ఇచ్చాక అదిబాగా లేదంటూ సతాయిస్తుంటారు.. ఇలా పలువురు చేసిన ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ మరో మారు వ్యక్తిగతంగా విచారణ చేస్తున్నారు. సమగ్ర నివేదికను తయారు చేసిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదించనున్నారు. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నదే తేలాల్సి ఉన్నది.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



చెట్టుకు ఉరి వేసుకున్న బాలస్వామి

పెబ్బేరు: చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు సంతబజార్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం రంగాపురం గ్రామానికి చెందిన తెలుగు బాలస్వామి (53)అనే వ్యక్తి గురువారం రాత్రి పెబ్బేరు సంత ప్రదేశంలో టవల్‌తో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. కాగా మృతుడికి ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు ఉండటం వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓడీ రమేష్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన పరిమళ

రాజోలి: జోగుళాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం మాన్‌దొడ్డి గ్రామంలో పరిమళ (27)అనే మహిళ శుక్రవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆమె భర్త వెంకట్రాముడు, అతని బంధువుల వేధింపులు తట్టుకోలేక ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి దర్యాప్తులో తేలింది. తన భర్తతో పాటు మరో ఆరుగురు బంధువులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈమెకు ఒక బిడ్డ, ఒక కొడుకు ఉన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

దామరగిద్ద: పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా దామరగిద్ద మండలం ఉడ్మల్‌గిద్ద గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఉడ్మల్‌గిద్దకు చెందిన రాములు భార్య సరిత(22) అనే మహిళ రోజులాగే శుక్రవారం ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారు జామున పాము కాటు వేసింది. చికిత్స నిమిత్తం పేట ఏరియా ఆసుపత్రికి కుటుంబీకులు తరలించగా పరిస్థితి విషమించడంతో జిల్లా కేంద్రానికి తరలించారు. చికిత్స పొందుతూ సరిత మృతి చెందింది. కోయిల్‌కొండ మండలం కొండాపూర్‌కు చెందిన సరితతో ఉడ్మల్ గిద్దకు చెందిన రాములుకు రెండేళ్ల క్రితం వివాహమైంది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

'సీఎం స్థాయి దిగజారి మాట్లాడుతున్నారు'

పెంట్లవెల్లి: ముఖ్య మంత్రి కేసీఆర్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి కురమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు. హామీలను అమలు చేయాలని పోరాడుతుంటే కమ్యూనిస్టులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాయకులు బాలస్వామి, నాగరాజు, కురుమయ్య పాల్గొన్నారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

కొనసాగుతున్న ఎస్పీఎం కార్మికుల సమ్మె

కొల్లాపూర్ రూరల్: విద్యుత్X సంస్థల్లో పనిచేస్తున్న ట్రాన్X స్ఫార్మర్ల మరమ్మతు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎస్పీఎం కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీఎం నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్పీఎం కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలన్నారు. 20 ఏండ్లకు పైబడి రెగ్యులర్ అవుతామనే అశతో పనిచేస్తున్నామనిపేర్కొన్నారు. ప్రభుత్వం తమపై కనికరం చూపి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సరైన హామీ వచ్చే వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బాలరాజు, శివకుమార్, కురుమయ్య, వజీద్, అఖిల్, మహేష్, పాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకాన్ని చేపట్టాలి

పెంట్లవెల్లి: మండల పరిధిలోని సింగవరం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. మొక్కలతోనే మంచి వాతావరణం ఏర్పడుందన్నారు. కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి పూజ

కోడేరు: మండల కేంద్రమైన కోడేరుతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, కొండ్రావుపల్లి, ఎత్తం తదితర గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ఆయా ఆలయాల్లో వరలక్ష్మి వ్రతం చేశారు. అధికసంఖ్యలో ఆలయాల్లో పూజలు చేయడంతో కిట కిటలాడాయి. మహిళలు పూజలు నిర్వహించడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని శివాలయం అర్చకుడు శివయ్య తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

కోడేరు: వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ కోడేరు బస్టాండ్‌లో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మిద్దె కృష్ణయ్య, అధికార ప్రతినిధి కురుమయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణను అమలు చేసేవిధంగా చూడాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, చాన్న బాలస్వామి, రాజు, రామకృష్ణ, మదన్X మోహన్X తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం మండలాధ్యక్షుడిగా వెంకటస్వామి



వెంకటస్వామి గౌడ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కొల్లాపూర్ రూరల్: మండల గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా కొల్లాపూర్ పట్టణానికి చెందిన వెంకటస్వామిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని అర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ముఖ్య అతిథిగా కొల్లాపూర్ గౌడ కులస్తుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గౌడ కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం ఈతచెట్లను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం గౌడ కులస్తులకు ఫెడరేషన్X ద్వారా లోన్X సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి నెలకు మూడు వేల పించన్X సౌకర్యం కల్పించాలని కోరారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు పెద్దకొత్తపల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో వెంకటస్వామిగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. గోవింద్‌గౌడ్, శేఖర్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, సోమన్X గౌడ్, పుల్లయ్య గౌడ్, శ్రీరాం గౌడ్ పాల్గొన్నారు.

డీలర్ బందని రాజయ్య మృతి



రాజయ్య (ఫైల్)

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని కుడికిళ్ల గ్రామం లో రేషన్X డీలర్ రాజయ్య శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. రాజయ్య గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడేవాడు. శుక్రవారం పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు రాజయ్య కుమారుడు మురళి తెలిపారు. రాజయ్య మృతి పట్ల కొల్లాపూర్ మండల డీలర్లు, అధికారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అందని పశువైద్యం

- రోగాలతో మూగజీవాలు విలవిల
- నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్న రైతులు

కోడేరు: మండలంలో పశువైద్యం అందని ద్రాక్షగా మారింది. మండలంలో 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. రైతులు ఆవులు, గేదెలు, గొర్రెలను పెంచుతూ పాడి పరిశ్రమతో లబ్ధి పొందుతున్నారు. మూగ జీవాలు వ్యాధుల బారిన పడితే పశు వైద్య కేంద్రాల్లో మూగజీవాలకు సరైన వైద్యం అందకమృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో మూగ జీవాలకు చిన్న వ్యాధి సోకినా నాటు వైద్యుని ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో ఉన్న పశు వైద్య కేంద్రాల్లో సరైన సిబ్బంది లేరు. ఆసుపత్రి భవనాలు శిథిలావ్యవస్థకు చేరాయి. కొన్ని కేంద్రాల్లో చిన్న పాటి వర్షం కురిస్తే ఆసుపత్రిలో ఉన్న మందులు తడసి ఉపయోగం లేకుండా పోతున్నాయి. మండల కేంద్రమైన కోడేరులో సోంత పశు వైద్య కేంద్రం లేకపోవడంతో పాత గ్రామ పంచాయతీ భవనంలో పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని నార్సయిపల్లి, రాజాపూర్ తదితర గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి.



కోడేరు గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహిస్తున్న పశువైద్య కేంద్రం

సిబ్బందిని నియమించాలి



పశు వైద్య కేంద్రాల్లో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నాం. పశువులకు వ్యాధి వస్తే వైద్య కేంద్రానికి తెస్తే వైద్యుల్లేరని చెప్పుతున్నారు. వెంటనే నియమించాలి.

- లింగయ్య

ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో పశు వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో మూగ జీవులకు జబ్బు చేస్తే ప్రైవేట్ పశు వైద్య శాలలకు వెళ్తున్నాం.

- వెంకటయ్య, కోడేరు

మృతువాత పడుతున్నాయి



రాజపూర్‌లో రెగ్యులర్ పశువైద్యాధికారి లేకపోవడంతో పశువులు, గొర్రెలు జబ్బుబారినపడి మృత్యువాత పడుతున్నాయి. అధికారులు డాక్టర్‌ను నియమించాలి.

- లక్ష్మయ్య, రాజపూర్

నాణ్యమైన విద్యనందించాలి

- కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచన

పెద్దకొత్తపల్లి: కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను ఆయన పరిశీలన చేశారు. అనంతరం మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అధికారులు వేణుగోపాల్, తహసీల్దార్ బి.అశోక్ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం

కొల్లాపూర్ రూరల్: అమ్మవారి కరుణ కోసం మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కొల్లాపూర్ మాధవ స్వామి ఆలయంలో మహిళలు సామూహిక వ్రతం నిర్వహించారు. అమ్మవారి ప్రతిమను అలకంరించి పురోహితులు వరలక్ష్మి వత్ర జపం పాటించగా మహిళ భక్తులు పల్లెంలో పచ్చని కొబ్బరి కాయ పెట్టి పసుపు కుంకుమలతో పాటు పూలతో అలకంకారం చేశారు. అనంతరం కొబ్బరి కాయకు మంగళ సూత్రాలు పెట్టి వాటిపై పసుపు కుంకుమ, పూలు చల్లుతూ అమ్మవారి మంత్ర జపంను పాటించారు. వరలక్ష్మి వత్రం చేయడం మూలంగా మాంగళ్య బంధం గట్టి పడటమే కాక అమ్మ వారి చల్లని చూపు ఆ కుటుంబాలపై ఉంటుందని ఆలయ పూజారి వివరించారు.

కొల్లాపూర్ సమాచారం	
తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్X స్కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు	
వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

చెట్లే జీవనాధారం

పెద్దకొత్తపల్లి: సామాజంలో మనవ మనుగడకు చెట్లే జీవనాధారం అని యంపిపి వెంకటేశ్వరావు, ఎస్ఐ వెంకటరమణ అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పెద్ద చేస్తే అవి మనను కాపాడుతాయన్నారు. చెట్లు వాతావరణ కాలుష్యంను నివారిస్తాయిన్నారు. చెట్లను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్X మంజుల, పోలీసు సిబ్బంది చాంద్ బాష, ఉశన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా బోషన్న, లక్ష్మన్X నాయక్, అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యాక్షులుగా వెంకటయ్య, సురేందర్, రాజు, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కార్యదర్శులుగా లక్ష్మయ్య, పెద్దపుల్లయ్య, సుదర్శన్X , సింగోటి, మహిళా కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా గువ్వల అంజలయ్యలతో పాటు 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చెరువు పూడికతో లాభాలు

పెంట్లవెల్లి: చెరువుల పూడికవల్ల అనేక ప్రయోజనాలున్నాయని ఎంపీపీ నిరంజన్X రావు, జడ్పీటీసీ హన్మంత్X నాయక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఊర చెరువు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చెరువుల్లో పూడిక తీయడంతో ఏడాదికి రెండు పంటలను పండించుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్X ఎండి.ఎక్బాల్, మంత్రి జూపల్లి వ్యక్తిగత కార్యదర్శి రామరావు, సింగిల్ విండో చైర్మన్X రఘుపతిరావు, సర్పంచ్X కోట్ల సురేంద ర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, వైస్ ఎంపీపీ బత్తిని రాధ, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, రామపూరం సర్పంచ్X బాలరాజు, బత్తిని రాజు, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులతో చెలగాటం

కొల్లాపూర్: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంత్రి కేసీఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతూరి ధర్మతేజ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయనే ఆశలతో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకుంటే మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగ అవకాశాలు లభించక నిరుద్యోగులు మనోవేదనకు గురివుతున్నారన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి సతీష్‌కుమార్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, మహేష్, శేఖర్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

సద్దుమనిగిన చేపల చెరువు వివాదం



ఇరు గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్ఐ

పెంట్లవెల్లి: చేపల చెరువు స్వాధీనంపై ఇరు గ్రామాల మధ్య చెలరేగిన ఘర్షణ అధికారుల చొరవతో సద్దు మనిగింది. మండల పరిధిలోని సింగవరం వీపనగండ్ల మండలం సంపట్రావుపల్లి గ్రామాల మధ్య ఉన్న చేపల చెరువు స్వాధినం పై శుక్రవారం గామస్తులు గోడవ పడుతుంటే సమాచారం తెలసుకున్న ఇరు మండలాల అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని ఇరు గ్రామస్థులతో చర్చించారు. ఇరు గ్రామాల వారు చెరువులో పట్టుకోవాలని సూచించారు. పెంట్లవెల్లి తహసీల్దార్ వెంకటరమణ త్వరలోనే సర్వే చేయించి హద్దు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు శాంతించడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

ఆంధ్రజ్యోతి
9
జోగుళాంబ గద్వాల సిటీ
శనివారం 5 ఆగస్టు 2017

మాంసం ధరలు

మటన్ కిలో	:	రూ.440
చికెన్ స్కిన్ లెస్	:	రూ.180
స్కిన్ తో	:	రూ.160
నాటుకోడి కిలో	:	రూ.350

చేపల ధరలు

దూబొచ్చ కిలో	రూ.130
పొందుగ	రూ.350
బొచ్చ	రూ.300
కొర్రమట్టలు	రూ.400

సినిమా గైడ్



నవరంగ్ : నక్షత్రం
శ్రీనివాస : గౌతమ్‌నంద
వెంకటేశ్వర : ఫిదా

కూరగాయల ధరలు



టమాట	-60	క్యారెట్	-60
వంకాయ	-30	క్యాప్సికం	-50
చిక్కుడు	-40	దొండకాయ	-30
పచ్చిమిర్చి	-80	దోసకాయ	-40
బెండ	-40	బెనిస్	-80
బీరకాయ	-60	బీట్‌రూట్	-50
కాకర	-40	ఆలుగడ్డ	-30
చోళకాయ	-30	కీరదోస	-40
క్యాబేజీ	-40	ఉల్లి	-15

- డ్రైనేజీ దాటి సాగుతున్న నిర్మాణాలు
- సమస్యలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఇరుకుగా.. అంతర్గత రోడ్లు


కాలనీల్లో ఇరుకుగా మారిన అంతర్గత రోడ్లు

గద్వాలఅర్బన్: ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి మున్సిపాలిటిగా గుర్తింపు తెచ్చుకున్న గద్వాల పట్టణంలోని అనేక అంతర్గత రోడ్లు ఇరుకు సందులుగా మారాయి. కృష్ణవేణిచౌక్ నుంచి ధరూర్ మెట్టు వరకు, గంజి సర్కిల్ నుంచి తేరుమైదానం, పాతబస్టాండ్ వరకు గతంలో ఉండే ప్రధాన రోడ్లుగా ఉండేవి. సరిసమానంగానే బియ్యం అంగళ్ల నుంచి మొదలుకుని ఒక వైపు రవీంద్ర పాఠశాల మీదుగా దౌదర్‌పల్లెకు వెళ్లే రోడ్డు మరో వైపు వడ్లవీధి, రాంనగర్ మీదుగా పాత నీళ్ల ట్యాంకు, తిక్కసాబ్ దర్గా వరకు వెళ్లే అంతర్గత రోడ్లు కూడా వెడల్పుగానే ఉండేవి. వీ టితో పాటు పెద్ద అగ్రహారం, చిన్నఅగ్రమారం, మోమిన్ మెహళ్ల, బురదపేట రోడ్లు కూడా వెడల్పుగా ఉండి తిరిగేందుకు వీలుగా ఉండేవి. దీని వల్ల ప్రధాన రోడ్లపై వాహనాల రద్దీ తగ్గి రాకపోకలకు అంతరాయం లేకుండా ఉండేది. రాను రాను ఈ రోడ్లన్నీ సందులుగా మారాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈ రోడ్లకు ఇరుపక్కల డ్రైనేజీ నిర్మించి రోడ్లను కూడా అభివృద్ధి చేశారు. కాని రాను రాను కొంత మంది ఇండ్ల వారు డ్రైనేజీ కాలువను దాటి నిర్మాణాలు చేస్తుండడంతో ఈ రోడ్లన్నీ ఇరుకు సందులుగా మారాయి.

గతంలో రెండు నాలుగు చక్రాల వాహనాలు ఎదురు ఎదురుగా వస్తే సులభంగా పోయేవి. ఇప్పుడు రోడ్లల్లో ఒక కారుకు ఆటో ఎదురువస్తే చాలు వెళ్లేందుకు దారిలేక ఒకరినొకరు తిట్టుకోవడం, వీరిద్దరి పోట్లాటతో రోడ్డుకు రెండు వైపులా వాహనదారులు, పాదాచారులు నిలబడి పోవాల్సి రావ డం అందరికి ఇబ్బందిగా మారింది. రోడ్ల వెడల్పు పేరుతో ప్రధాన రోడ్లను మా త్రమే గుర్తిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు అంతర్గత రోడ్లను మాత్రం నిర్లక్ష్యంగా వదిలివేస్తున్నా ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి గతంలో ఉన్న రోడ్లను అభివృద్ధి పరిచి వాహనాలు తిరగడానికి ఆటంకం లేకుండా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

కళాశాలను పరిశీలించిన డీఐఈఓ

గద్వాలటౌన్: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వి.సింహయ్య శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. జోగుళాంబ జిల్లా తొలి డిఐ ఈఓగా పనిచేసిన కృష్ణగౌడు గత నెల 31న పదవీ విరమణ చే యగా, ఆయన స్థానంలో వి.సింహయ్య కొత్త డిఐఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసిన అనంతరం ఆ యన కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆ యన కళాశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్యా సంవత్సరం ఆ రంభం నుంచే కృషి చేయాలన్నారు. కళాశాలలో అధ్యాపకుల కొరత, సౌకర్యాలు తదితర వాటి గురించి రెండు కళాశాలల ప్రిన్సి పా ల్‌లు వివ రించారు. కళాశాలలో కొత్తగా నిర్మించిన ఇంకుడు గుం తను పరిశీలించిన సింహయ్య ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథ్, ఇతర అధ్యాపకులు ఉన్నారు. కళాశాలకు తొలిసారిగా వచ్చిన డిఐఈఓ సింహయ్యను అతిథి ఉపాన్యాసకుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.

సీఎం వ్యాఖ్యలపై టీమాస్ ఫోరం ఆగ్రహం

- దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన

గద్వాలఅర్బన్: ప్రతిపక్షాలపై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై టీమాస్ ఫోరం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి చేసిన పౌరుష వ్యాఖ్యలను నిరసిస్తు శుక్రవారం స్థానిక కృష్ణవేణి చౌక్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక అసభ్య పదజాలంతో దూషించడం సరికాదన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ హిమాన్షు కంపెనీలో ఉన్న లావాదేవీల గురించి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై దశాబ్దాలుగా వామపక్షాలు ఉద్యమిస్తుంటే తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపిన ఘనత ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిం దన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటే తమ ఆటలు సాగవని గ్రహించిన ప్రభుత్వం కార్మికులను విడగొట్టే తన అవకాశవాద రాజకీయాలను మరోసారి బహిర్గతం చేసిందన్నారు.ప్రజా సమస్యలనువిన్న వించుకోవడానికి రైతులకు, నిరుద్యోగులకు అవకాశం ఇవ్వని నియంత ఈ కేసీఆర్ అని అన్నారు. ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా వామపక్షాలు, ప్రజాసంఘాలను కలుపుకుని తెలంగాణలో జరుగుతున్న రాజ్యహింసకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై ఉద్యమిస్తామన్నారు. ఎ.వెంకటస్వామి, వివి నర్సింహా, మారెన్న, నర్సింహా, రాజు, ప్రవీన్ , రంగన్న, పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

నీటిని విడిపించడానికి మాట్లాడితే బాగుంటుంది

- ఎమ్మెల్యే డీకే అరుణ వ్యాఖ్యలపై కృష్ణమోహన్ రెడ్డి



ఆంధ్రజ్యోతి,గద్వాల: ప్రజలకు అనేక సంక్షేమాలను అందిస్తున్న కేసీఆర్‌ను విమ ర్శించడం తప్ప కాంగ్రెసోళ్లకు మరో పని లేదని, ఇలాంటి వ్యాఖ్యలే గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ చేస్తుందని టీఆర్ఎస్ నియో జకవర్గ ఇంఛార్జి కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడారు. మరోపక్క నీటి విడుదలపై కూడా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్‌లో రెండు ప్రా జెక్టుల్లో 167 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నీటిని జూరాల రైతులకు నీరు ఇప్పిస్తే ఎమ్మెల్యే గొప్పతనమని చెప్పుకుంటారు కాని ఇలా చౌకబారు వ్యాఖ్యల వల్ల రైతులకు టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఒరిగేది ఏమి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

నేటి నుంచి చేనేత హస్తకళ ప్రదర్శన

గద్వాలటౌన్: పట్టణంలోని తితిదే కల్యాణ మండపంలో ఆగస్టు 5వ తేదీ ఆదివారం నుంచి 15వ తేదీ వరకు హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశామని కళాభారతి సంక్షేమ సమితి అధ్యక్షుడు ఆర్.ప్రసాద్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శనకు ఆదివారం గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ కృష్ణవేణి ప్రారంభిస్తారన్నారు. 15 రోజుల పాటు సాగే ప్రదర్శనలో అపురూపమైన కళాకృ తులు, నైపుణ్యం గల నేత కార్మికుల చేతితో తయారైన వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశయాల అమలే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

- కలెక్టర్ రజత్‌కుమార్‌షైనీ

గద్వాలటౌన్: ప్రవచించిన ఆశయాలను చరిత్ర పుస్తకాలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలుచేసిననాడే అంబేద్కర్‌కు నిజమైన నివాళిని సమర్పించిన వారమవుతామని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్‌షైనీ అన్నారు. కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ నాటక 152వ ప్రదర్శనను శుక్రవారం రాత్రి పట్టణంలోని ఎంకెఎస్ ఫంక్షన్‌హాల్‌లో ప్రారంభించి ఆయన మాట్లాడారు. అంబేద్కర్ జాతీయ నాయకుడని, ఆయన చూపిన మార్గం నిరంతరం అన్ని కాలాలకు అనుసరణీయమన్నారు. సమావేశంలో మాట్లాడిన ఎస్పీ విజయ్‌కుమార్ రాజ్యాంగం కల్పించిన సమానత్వం సమాజంలో వాస్తవ రీతిలో కనిపించిననాడే రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ బండారి భాస్కర్, గద్వాల డీఎస్పీ బాలకోటి, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, జేఏసీ నాయకులు మధుసూదన్‌బాబు, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు, వెంకటస్వామి, కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాడిగ భాస్కర్ తదితరులు హాజరయ్యారు.




అంబేద్కర్ నాటిక దృశ్యాలు

ఆకట్టుకున్న నాటిక :

కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘం చరణం గచ్ఛామి నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అంబేద్కర్ జననం మొదలుకుని బాల్యం, విద్యాభ్యాసంలో ఎదుర్కొన్న వివక్ష, సమాజంలో ఆయన ఎదిగిన క్రమంను వివరించడంలో కళాకారులు అద్భుత ప్రతిభను కనబరిచారు. నాటికలో భాగంగా కేంద్రమంత్రి చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కేంద్రమంత్రి పాత్రధారి విగ్రహావిష్కరణ చేయడంతో ఒక్కసారిగా విగ్రహ రూపంలో ఉన్న అంబేద్కర్ వాస్తవరూపంలో బయటకు రావడం, ప్రేక్షకులను గగుర్పాటుకు గురిచేసింది. అంబేద్కర్ పాత్రధారణలో ఉన్న కళాకారులు గడచిన 60ఏళ్లుగా నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తనను కలవరానికి గురిచేస్తున్నాయని, జీవితాంతం కష్టపడి జాతికోసం చేసిన పనులను మరచిపోయిన నాయకులు రాజ్యాంగం రచించాడు. రిజర్వేషన్లను ఇచ్చాడు అన్న రెండే పదాలను వల్లే వేయడం తనను ఆవేదనకు గురిచేసిందని చెప్పడం ప్రేక్షకులను ఆలోచింపచేసింది. చివరగా నాకు కావాల్సింది విగ్రహావిష్కరణలు కాదని వాటితో విసిగిపోయానని , నా ఆశయాలను ఆవిష్కరించుకునేందుకు నేనే పూనుకుంటానని చెప్పడం విశేషంగా మిగిలింది.


జ్యోతిప్రజ్వలన చేస్తున్న అధికారులు


ధన్వాడలో..


వనపర్తిలో..



గద్వాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

వరాలిచ్చే కల్పతరువు

మహాలక్ష్మి


కల్వకుర్తి : కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..




కొల్లాపూర్: మాధవ స్వామి ఆలయంలో ..


నాగర్‌కర్నూల్ అయ్యప్పస్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు


జడ్చర్లలోని శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో

శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతం చేసుకున్నారు. భర్త, పిల్లాపాపల్ని చల్లగా చూడు తల్లీ అంటూ, సుఖ సంపదలు ఇవ్వుతల్లి అంటూ వేడుకున్నారు. ముత్తయిదువులందరూ కలిసి పూజ చేసి, వాళ్లనే వరలక్ష్మి అమ్మవారిగా భావిస్తూ వాయనం సమర్పించుకుని, దీవెనలందుకున్నారు. వాయనం ఇస్తున్నవారు 'ఇచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ ఉంటే, పుచ్చుకున్నవారు 'పుచ్చుకుంటినమ్మ వాయనం' అంటూ దీవించారు. అనంతరం అమ్మవారికి ఇష్టమైన ప్రసాదాలు ధూప దీప నైవేద్యాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.


అయిజలో..



ఊట్కూర్ శిశు మందిర్‌లో ..


మహబూబ్‌నగర్‌లో సామూహిక వ్రతాలు


అచ్చంపేట: సరస్వతీ శిశు మందిర్‌లో సామూహిక వ్రతాలు


భూత్పూర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో..

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా
కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా
కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా
కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? :
కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు
21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?




ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH


26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపస వ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజీఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజీఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్తీషియా 2, చెస్ట్ & టీబీ 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండీ/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- 'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్' పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జీఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జీఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బీఇ/ బీటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్ లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్ లైన్ లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా

7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్ ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు

26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా

35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డెవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్ స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్ స్క్రిట్/ పాళి/ ప్రాకృత్ లను మెయిన్ / ఆప్షనల్ సబ్జెక్టులుగా శాన్ స్క్రిట్ పాఠశాల/ శాన్ స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్ స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్ డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

శ్రీరామా 70 ఎ/సి - బహుదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR Inorbit Mall 10.10,1.35,4.10,7.35,10.45
PVR RK Complex బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR Central Mall 10.10,12.45,4.20,7.15,10.50
PVR Froum Mall 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
INOX M.P. Mall Kachiguda 10.00,3.50,6.50,10.00
BIG Cinemas Ameerpet 10.10,1.20,7.35,10.50
BIG Cinemas Shameerpet ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis Kukatpally 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - Malkajgiri 10.00,4.20,7.40,10.40
Cinépolis Attapur 10.10,4.10,7.30,10.45
TIVOLI Secunderabad సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
Miraj Cinemas 10.00,4.20,7.30,10.20
T ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN Cine Square Uppal - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN Laxmikala Cinepride - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR Multiplex Kukatpally - 10.30,4.30,7.40,10.40
ASIAN Cinemas - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN Radhika Multiplex - 10.30,4.25,7.20,10.30
ASIAN Shiva Ganga - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown Miyapur ఎ/సి - మియాపూర్ 11.00
BVK Multiplex L.B.Nagar ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN Shah Shahenshah - చింతల్ 11.15,6.30
ASIAN Cinemas - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 Cinemas ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మరిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారధి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల

అన్నపూర్ణ - ముల్కానూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
లక్ష్మి - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్

అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తల్
మోహన్ - కేసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట

విజయవంతమైన 2వ వారం



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
PVR మాదాపూర్ - 10. 20PM
PVR బంజారాహిల్స్ - 1.00PM
PVR పంజాగుట్ట ఎ/సి - 4.10PM
PVR కూకట్‌పల్లి - 4.20,10.45PM
INOX బంజారాహిల్స్ - 1.00,6.55
ఎ/సి - అమీర్‌పేట్ - 4.25PM
శామీర్‌పేట్ - 10.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.25PM
Cinépolis మల్కాజ్‌గిరి 10.30PM
Cinépolis ఎ/సి - అత్తాపూర్ 7.25PM
Cine Planet - కొంపల్లి 1.40,10.40
దిల్‌సుఖ్‌నగర్ - 11.00,7.50
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
ASIAN - ఉప్పల్ 1.45,4.40,10.35
ASIAN LAXMIKALA CINEPRIDE 11.15,2.30,6.15,9.15
ASIAN ఎ/సి - కూకట్‌పల్లి 1.50,7.20
ASIAN - అత్తాపూర్ 1.40,10.15
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.45PM
MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.45,10.45
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ప్రతిమ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్**

SVC Cinemas **కృష్ణ కళామందిర్ 70 ఎంఎం ఎ/సి - జనగాం**

SVC Cinemas **శ్రీతిరుమల 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం**

Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి రాంనగర్

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15AM
Cine Planet - కొంపల్లి 11.00AM

PRASADS ఎ/సి - 12.45PM
PVR ఎ/సి - 05.00PM
PVR ఎ/సి - 01.30PM
PVR ఎ/సి - 10.30PM
INOX ఎ/సి - 4.30PM
INOX ఎ/సి - 11.00PM
Cinépolis ఎ/సి - 2.00PM
Cinépolis ఎ/సి - 3.30PM
ఇసిఐఎల్ - 11.15AM
ASIAN ఎ/సి - 11.00AM
ASIAN ఎ/సి - 10.50PM

రామకృష్ణ - వరంగల్ ఉషాప్రసాద్ - నిజామాబాద్ అలంకార్ - సూర్యాపేట కృష్ణప్రియ - కోదాడ
కిన్నెరసాని - ఖమ్మం మహేశ్వరి - మహబూబ్‌నగర్ N CINEMAS 9000181796

నేడే చూడండి



సప్న 35 అబిడ్స్ - 11.30,2.30

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,11.30AM**

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15

Cine Planet **సినీప్లానెట్ - కొంపల్లి 11.15AM**

ASIAN CINE SQUARE **సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 11.00AM**

రామకృష్ణ - వరంగల్ బాబా ఎ/సి - నారాయణ్‌పేట్ శ్రీగణేష్ - షాద్‌నగర్
కిన్నెరసాని - ఖమ్మం రాజారమేష్ - ఆర్మూర్ చంద్రహాస్ 70 ఎంఎం
రంగ ఎ/సి - వనపర్తి శ్రీకృష్ణ ఎ/సి - సత్తుపల్లి ఎ/సి గంగావతి

Releases - 9296509333 / 9989522999



2వ వారం

సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

పాలమూర్ బస్టాండ్‌లో విద్యార్థిని మృతి


మృతి చెందిన కవిత

మహబూబ్‌నగర్ టౌన్/మద్దూర్: పాలమూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో మండల విద్యార్థిని కవిత మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకోంది. మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కొమ్మూర్ గ్రామానికి చెందిన గోవిందు కూతురు కవిత గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తుండగా తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు తరుచు వెళ్లేవాళ్లు, ధన్వాడమండలం పాతపల్లిలో ఉంటున్న తన చెల్లెలు వద్ద ఉంచి ధన్వాడలోని ఓ పాఠశాలలో ఇటీవలే చేర్పించారు. కాగా కవిత పచ్చకామెర్ల వ్యాధి బారిన పడడంతో స్వగ్రామమైన కొమ్మూరుకు వచ్చింది. చికిత్సచేయించడంకోసం తల్లి అంజిలమ్మ గోపాల్‌పేటకు శుక్రవా రం బయలు దేరారు. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ చేరుకొని గోపాల్‌పేట వైపు వెళ్లే బస్సు కోసం నిరీక్షిస్తున్నక్రమంలో కవిత అకస్మాత్తు గా కిందపడి మృతి చెందింది. ఈ విషయాన్ని తల్లి అంజిలమ్మ హైదరాబాద్‌కు వలసవెళ్లిన తండ్రి గోవిందుకు, గ్రామస్థులకు సమాచారంమందిచారు. బాలిక మృతి చెందడంతో గ్రామ సర్పంచX లక్ష్మి, మాజి సర్పంచX వెంకటయ్య, గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు.

నైజాంను కాలగర్భంలో కలిపిన
చరిత్ర కమ్యూనిస్టులది

- కేసీఆర్ మతిభ్రమించిన మాటలు వెనక్కితీసుకోవాలి
- సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శులు



ఆందోళన చేస్తున్న నాయకులు

పాలమూరు :ఈ నెల 2న ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిష్టులపై చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమైనవని సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శులు ఎ.రాములు, కె.రామక్రిష్ణ, పడమటి చిన్నలు అన్నారు. శుక్రవారం పాలమూ రు జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సీపీఎం, సీపీఐ, ఎంసీపీఐల ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ మతిభ్రమించిన మాటలను తక్షణమే వెనక్కితీసుకోవాలన్నారు. ప్రపంచంలోని హిట్లర్, నైజాంలు ఇలాంటి నియంతృత్వానికి పాల్పడితే కమ్యూనిస్టుల దెబ్బకు కాలగర్భంలో కలిసి పోయిన విషయం గుర్తు చేసుకోవాలన్నారు. నియం త పాలనకు సమాధికట్టిన చరిత్ర కమ్యూనిస్టులది... ఏ చరిత్రలేని కేసీఆర్‌కు మాయమాటలు, అబద్ధాలు, మోసం, కుట్ర, లంచగొండితనం, కుటుంబ వారసత్వం ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కమ్యూనిస్టులు సామాజిక న్యాయం కోసం చేస్తున్న పోరాటంతో కేసీఆర్‌కు భయం పట్టుకుందన్నారు. ఎ.సురేష్, కె.బాలకిషనX , మధుగౌడ్, ఎం.బి.క్రిష్ణయ్య, హనీఫ్, ఉస్మానX , ఖాజాపాష, వెంకటేశ్వరాచారి, నల్లవెల్లికురుమూర్తి, చంద్రకాంతX , రమేశX , అరుణ, మనోహర్, శ్యామల, లక్ష్మీనారాయణ, మహమూద్, గోపాల్ పాల్గొన్నారు.

పీఎఫ్‌తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ ఇళ్లు

అమరచింత: బీడీలు తయార చేసే ప్రతి కార్మికుడి లక్షా, 50 వేల రూపాయలతో ఆవాస్ యోజన కింద మంజూరు చేసి ఆసరా కల్పిస్తోందని బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కలర్‌శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో బీడీ కార్మికుల అవగాహనసదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు దశాబ్దాల పాటు పాలించినా బీడీ కార్మికుల ఇంటి నిర్మాణానికి రూ.40 వేలు మాత్రమే కేటాయించాయన్నారు. కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీడీ కార్మికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వాలు కేటాయించిన దానికి మూడింతలు పెంచి రూ.లక్షా, 50 వేలు ఇంటి నిర్మాణానికి కేటాయించిందని పేర్కొన్నారు. అలాగే కార్మికుల పిల్లలకు 1 నుంచి 5 వరకు స్కాలర్‌షిప్ రూ.4 వేలు, 6 నుంచి 10 వరకు రూ.5, 200ల స్కాలర్‌షిప్ కేటాయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 93 వేల కార్మికులకు లబ్ధిపొందే అవకాశముందున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, నాగభూషణంగౌడ్, మేర్వరాజు, నరాలనారాయణ, వెంకటేశ్వర్, అశోక్, సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్‌యాదవ్, అనిల్, మహేందర్‌రెడ్డిలు ఉన్నారు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

వైభవంగా వరలక్ష్మీదేవి వ్రతం

- ఆలయాల్లో ముత్తైదువుల ప్రత్యేక అర్చనలు
- వాయునాలతో పరస్పరం దీవెనలు

గద్వాలటౌన్:లక్ష్మీదేవికి ప్రీతికరమైన శ్రావణ మాసంలో వచ్చే రెండవ శుక్రవారం నాడు మహిళలు, ముఖ్యంగా ముత్తైదువులు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసంలో రెండవది లేక, పౌర్ణమికి ముందుగా వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితి. ఈ సందర్భంగా లక్ష్మీదేవి చిత్రపటం, విగ్రహం లేకపోతే కలశాన్ని సిద్ధం చేసుకుని అమ్మవారి రూపంలో అలంకరించి పూజలు ఆచరించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఉదయం నుంచే పట్టణంలో





సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

పండుగ వాతావరణం నెలకొంది. ముస్తాబు చేసిన మహాలక్ష్మీదేవి మూర్తికి పిండి వంటలు నైవేద్యంగా పెట్టి, ఉన్నంతలో ఆభరణాలు అలంకరించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఇరుగుపొరుగు ముత్తైదువులను ఆహ్వానించి పసుపుకుంకుమలు, పండ్లు, పూలు వాయినంగా అందజేసి ఆశీర్వాదాలు అందుకున్నారు. వరలక్ష్మీ వ్రతం ఉన్నందువల్ల పట్టణంలోని ఆలయాల్లో మహిళ భక్తులు ఎక్కువ సంఖ్యలో కనిపించారు. ముఖ్యంగా దేవతలు కొలువైన ఆలయాల్లోను నిర్వాహకులు సైతం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ప్రధాన దేవత ఆలయమైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో పెద్ద సంఖ్యలో మహిళలు సామూహికంగా కుంకుమార్చన చేశారు. అదేవిధంగా స్థానిక వేదనగర్‌లో ఉన్న సరస్వతి శిశు మందిర్‌లో వరలక్ష్మీ వ్రతాన్ని సంప్రదాయ రీతిలో నిర్వహించారు.

బీచుపల్లిలో శ్రావణ శోభ

- సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు



బీచుపల్లి సరస్వతీ ఆలయంలో వ్రతంలో మహిళలు

ఇటిక్యాలరూరల్ : పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లి సన్నిధిలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రావణ శోభ సంతరించుకుంది. శ్రావణ రెండవ శుక్రవారం పురస్కరించుకుని భక్తులు అధికసంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు 800రుపాయల ప్రవేశ రుసుముతో వ్రతంలో పాల్గొని దేవాలయ వారు వెండి డాలర్‌ను సమర్పించారు. సరస్వతీదేవి మూల నక్షత్ర సందర్భంగా సరస్వతి ఆలయంలో అక్షరభ్యాస కార్యక్రమం జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మివారికి పూజలు చేయడంతో అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కమిటీని ఏర్పాటు చేశారు. ఆలయ మేనేజర్ సురేందర్ రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదే విధంగా ఈనెల 7నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయని మేనేజర్ తెలిపారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి

- లింగాపురం, తుమ్మలపల్లి, హరితహారంలో పాల్గొన్న కలెక్టర్
- హరితహారం లక్ష్యాలను చేరుకోకపోతే చర్యలు తప్పవు

గట్టు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహార కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రజతX కుమార్‌షైనీ సూచించారు. హరి తహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తుమ్మలపల్లి, లింగాపురం గ్రామాలలో నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజర య్యారు. కలెక్టర్ మొక్కలు నాటా రు. లింగాపురంలో గీత కార్మికులు, ఎక్సైజ్ అధికారులు ఆధ్వర్యంలో రెండువేల ఈత చెట్లను వాగు సమీపంలో నాటడం జరిగింది. అదేవిధంగా తుమ్మలపల్లిలో హరితహారం మొక్కలను మమిళలకు కలెక్టర్ చేతుల మీదు గా అందజేశారు. ప్రతి ఒక్కరు నాటిన మొక్క ను సంరక్షించాలని కోరారు. సర్పంచX లు గోవిందమ్మ, మహేశ్వర్‌రెడ్డిలతో పాటు ప్రత్యేకాధికారి రాజన్న, ఈవోపీఆర్‌డి రాంమోహనX రెడ్డి, డీఆర్‌డిఓ పిడి అనం తరెడ్డితో పాటు ఎక్సైజ్ ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

● లక్ష్యాలను చేరుకోకపోతే చర్యలు తప్పవు

హరితహార కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ రజతX కుమార్‌షనీ గట్టు మండల పరిషతX కార్యాలయంలో హరితహారంపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారిగా నిర్వహించిన హరితహారం నివేదికలను పరిశీలించారు. గ్రామాలలో అతి తక్కువగా నాటిన అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.



తుమ్మలపల్లిలో హరితహారంలో మొక్కలు అందజేస్తున్న కలెక్టర్

లక్ష్యాలను చేరుకుని పంచాయతీ కార్యదర్శుల వేతనాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. ఈ వారంలోగా గ్రామాలకు కేటాయించిన లక్ష్యా లను పూర్తి చేయాలని సూచించారు. డీఆర్‌డీఓ అనం తరెడ్డి, ప్రత్యేకాధికారి రాజన్న, ఆయా గ్రామాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషనX కు సహకరించాలి

- డీఎంహెచX ఓ మల్లికార్జునప్ప



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచX ఓ మల్లికార్జునప్ప

గద్వాలటౌన్: ఈ నెల 17వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా చేపట్టే మీజల్స్, రుబెల్లా వ్యాక్సినేషనX కార్యక్రమానికి అందరు సహకరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునప్ప కోరారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రాణాంతకమైన మీజిల్స్ (తట్టు) వ్యాధి చిన్నా రుల్లో న్యూమోనియా, విరోచనాలు, మెదడువాపు వంటి వ్యాధులకు కారణమవుతుందన్నారు. తుమ్మ డం, దగ్గడం వంటి చర్యలతో ఇతరులకు సోకే ప్ర మాదముందన్నారు. రుబెల్లా వ్యాధి గర్భిణులకు సొకిల్, గర్భస్థ శిశువుపై తీవ్ర ప్రభావం చూపు తుందన్నారు. దీని వల్ల కంటి చూపు లోపం, వినికిడి లోపం వంటి లక్షనాలతో పాటు మెదడు, గుండె సంబంధం లోపాలు ఏర్పడు తాయన్నారు. కొన్ని సందర్భాల్లో గర్భస్రావం, మృతశిశువు జన్మించడం జరుగుతుం దన్నారు. కాగా జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎంఆర్ వ్యాక్సినX కు అర్హులైన 1-19సంవత్సరాల లోపు వారిని 120980 మందిగా గుర్తించామన్నారు. వ్యాక్సినX వల్ల ఎలాంటి రియాక్షనX ఉండదని, కాకతీయంగా ఏదైన ఆరోగ్య సమస్య ఎదురైతే నివారించేందుకు తమ శాఖ తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశికళ, వైద్యాధికారి డాక్టర్ ఇర్షాద్, సర్వలెనX్స అధికారి దీపక్‌కుమార్, సిహెచX ఓ రామకృష్ణ, హెచX ఈ నాగరాజుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటేలా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలి

- అధికారుల సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, గద్వాల) : ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంగీత జిల్లా అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈనెల 15లోగా పరేడ్ మైదానంలో శుభ్రం చేసి లైన్‌మార్కింగ్ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలపై, ప్రధాన కూడళ్లలో విద్యుత్ అలంకరణ చేపట్టాలన్నారు. జిల్లాలోని ఒక్కో శాఖకు చెందిన ఒక్కో అధికారికి నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. స్వాతంత్ర్య దినోత్సవం పరేడ్ గ్రౌండ్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు అధికారులను కోరారు. వివిధ సంక్షేమ శాఖలనుండి పనిముట్లు (అసైట్స్) పంపిణీ చేయవలసిన వారు ముందుగాను ఈనెల 8వ తేదీలోగా వివరాలు, లబ్ధిదారుల వివరాలు ఇవ్వాల్సి ఉందన్నారు. స్టాళ్ల ఏర్పాటు చేయదలిచే సంక్షేమశాఖల అధికారులు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని ఈనెల 10లోపు వివరాలు తెలియచే



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జేసీ డాక్టర్ సంగీత

యాలన్నారు. స్కూల్, బాలభవన్ తరపున ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలలో ఏయే పాఠశాలలు పాల్గొంటున్నాయో ముందుగానే బాలభవన్‌లో నమోదు చేయించుకుని ఒక నిర్ణీత కాలవ్యవధిలో సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తి చేసుకునేలా ప్రణాళిక సిద్దం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలలో ఉత్తమసేవలందించిన వారి వివరాలను ఈనెల 11వరకు దరఖాస్తులు సమర్పించుకోవాలని అధికారులు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 10న పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాట్లు పరిశీలించడం జరుగుతుందని అపక్షౌటిలోగా అన్ని శాఖల వారు తమకు అప్పచెప్పిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓ , సీపీఓ , డీఎస్పీ , డీపీస్పీ పరేడ్ సిప భరత్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



బుట్టలలో ఏపుగా పెరిగిన గోధుమ మొలకలు (ఫైల్)

గిరిజనం పండుగ ఇది.. తొమ్మిది రోజుల పర్వదినం ఇది.. డప్పుల మోతలు, పాటలు, నృత్యాలతో తండాలు మారుమోగే సందర్భమిది... కన్నె పిల్లల పండుగ ఇది.. పంటలను కాపాడే దేవతకు ప్రత్యేక అర్చన ఇది.. ఇదే గిరిజనులు ఉత్సాహంగా జరుపుకొనే తీజ్ పర్వదినం. ఏటా శ్రావణమాసంలో నిర్వహించుకొనే ఈ వేడుకలకు రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ గుర్తింపు దక్కింది. యువతులతో పాటు తండాలోని వారందరూ ఉమ్మడిగా చేసుకొనే ఈ పండుగపై ప్రత్యేక కథనం...

తండాల్లో.. గిరిజనోత్సవం

- కన్నెపిల్లల కలల పండుగ తీజ్
- బంజారాల సంప్రదాయ వేడుక
- శ్రావణంలో ధూంధాంగా తొమ్మిది రోజులు
- తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ గుర్తింపు

అచ్చంపేట : గిరిజనులు అత్యంత వైభవంగా జరుపుకొనే పండుగల్లో తీజ్ (మొలకల పండుగ) ప్రధానమైనది. ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, మారెమ్మ దేవతలకు శ్రావణమాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాల మాదరిగానే, గిరిజనులు తీజ్ పండగను ఉత్సాహంగా జరుపుకుంటారు. మెరామ్మ, తీజ్, మత్రాల్, సీత్ల తదితర దేవాతలను పూజిస్తూ పండుగలు జరుపుకుంటారు. మెరామ్మ తండాలను రక్షిస్తే, తీజ్ దేవత పంటలను కాపాడుతుందని గిరిజనుల విశ్వాసం. సీత్ల పశు సంపదను వృద్ధి చేస్తుందని, మత్రాల్ పిల్లలకు రోగాలు రాకుండా కాపాడుతుందని వారి నమ్మకం.

తీజ్ వేడుకల్లో తొలి అంకం

ఈ వేడుకల నిర్వహణకు ముందు గిరిజనులందరూ సమావేశమవుతారు. వేడుకలకు నాయకుడిగా తండాలోని ఓ పెద్ద మనిషిని ఎన్నుకుంటారు. ఆయనతో పాటు కారోబార్, దావులను నియమించుకుంటారు. పండగ ముగిసే వరకు ఆ ముగ్గురి ఆదేశానుసారం తండా వాసులంతా నడుచుకుంటారు. ఆ తర్వాత యువతులు ప్రతి ఇంటి నుంచి బియ్యాన్ని సేకరించి తాము ఎన్నుకున్న నాయకుడికి అప్పగిస్తారు. ఆయన ఆ బియ్యాన్ని విక్రయించి వచ్చిన డబ్బుతో గోధుమలు, శనగలు కొనుగోలు చేసి తీసుకవస్తాడు.

తండాను కాపాడే దండి మేరమ్మ

దండి మేరమ్మ తండాను రక్షిస్తుందని గిరిజనుల విశ్వాసం. పందిరి వద్ద పేడతో అలికి ముగ్గు వేస్తారు. ఒక ఇత్తడి చెంబును పసుపుతో అలంకరించి, అందులో నీళ్ల పోసి ముగ్గుపై ఉంచుతారు. అందులో వేపకొమ్మలను పెడతారు. దాని ముందు వెండి కడియాలు, దండెలు వంటి ఆభరణాలను పెట్టి మేరమ్మను ప్రతిష్ఠిస్తారు. ఆమెకు నైవేద్యంగా మేకపోతును బలి ఇస్తారు. మేక శరీరంలో నుంచి ఒక ఎముక, కాలేయంను అమ్మవారికి ప్రసాదంగా సమర్పిస్తారు. తర్వాత ఆ మాంసాన్ని తండాలోని అన్ని కుటుంబాలకు పంపిణీ చేస్తారు.

పెళ్లికాని యువతులే పూజారులు

ఈ పండుగకు పెళ్లి కాని యువతులే పూజారులుగా వ్యవహరిస్తారు. బుట్టలలో పోసిన గోధుమ గింజలు మొలకెత్తి నారుగా మారే వరకు వారే పూజలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు వారు అక్కడే ఉండి ఉపవాస దీక్ష చేస్తారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో తండాకు సమీపంలోని బావి నుంచి నీటిని తీసుకువచ్చి మొలకల బుట్టలకు పోస్తారు. ఆ తర్వాత పచ్చకూర, రొట్టెలు మాత్రమే తిని అక్కడే నిద్రపోతారు. పెళ్లి కాని గిరిజన యువకుడిని వారికి సహాయకుడిగా ఉంచుతారు.

8వ రోజు గన గోర్‌లకు ప్రత్యేక పూజలు

పందిరిని ఏర్పాటు చేసిన ఎనిమిదవ రోజు నాయకుడి అనుమతితో గిరిజన యువతులంతా కలిసి సమీపంలోని చెరువు వద్దకు వెళ్తారు. నల్లరేగడి మట్టిని తీసుకొని తండాలోని అనుభవజ్ఞుడి సమక్షంలో ఒక ఆడ, మగ బొమ్మలను తయారు చేయిస్తారు. ఆడ బొమ్మను గిరిజన సంప్రదాయ వస్త్రాలతో అలంకరిస్తారు. మగ బొమ్మకు మగవారి దుస్తులను వేస్తారు. ఈ బొమ్మలను గన్, గోర్ అని పిలుస్తారు. గనX అంటే మేరామ, గోర్ అంటే సేవాభాయి అని భావన.



గ్రామపెద్దలకు తీజ్ మొలకల రుమాలులో పెడుతున్న గిరిజన యువతులు

తొమ్మిదో రోజు చివరి ఘట్టం

తొమ్మిదో రోజు సాయంత్రం తీజ్ బుట్టలకు పూజలు చేస్తారు. యువతులు, మహిళలు బుట్టలను తలపై పెట్టుకొని తండా సమీపంలోని నీటి ప్రవాహం వద్దకు వెళతారు. అక్కడ తుది పూజలు నిర్వహించి ఆ బుట్టలను నీటిలో వదిలిపెడతారు. ఇంటి నుంచి తీసుకెళ్లిన పచ్చకూర, రొట్టెలను అక్కడే భుజిస్తారు. పూజారులుగా వ్యవహరించిన యువతులు ఇంటికొచ్చాక సోదరులు వారిని పీటలపై కూర్చోబెట్టి కాళ్లకు నమస్కరిస్తారు. తర్వాత తీజ్ పందిరి ఎదురుగా ఏర్పాటు చేసిన ఊయలను అందరూ కలిసి తొలగిస్తారు. దీంతో తీజ్ పండగ ముగుస్తుంది.

దుస్సరి తీగలతో బుట్టల తయారీ

నాయకుడు తెచ్చిన గోధుమలను యువతులు, మహిళలు పెద్దల సమక్షంలో పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఒక ఇత్తడి బిందెలో పోసి నాన బెడతారు. అనంతరం పొలాల్లో దొరికే దుస్సెరి తీగలను తీసుకొచ్చి చిన్న చిన్న బుట్టలను అల్లుతారు. మరుసటి రోజు సాయంత్రం తాము తయారు చేసిన బుట్టలను తీసుకొని డప్పుల మోతల నడుమ నృత్యం చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి పుట్టమట్టి తీసుకొస్తారు. వెళ్లే దారిలో నానబెట్టిన శనగలను యువతులు రేగు ముళ్లకు కుచ్చేందుకు యత్నిస్తారు. యువకులు వారిని అడ్డుకుంటూ ఉంటారు. ఇలా ఆట పాటల నడుమ ఊరేగింపు కొనసాగుతుంది. చివరగా పుట్టమట్టిని తెచ్చి బుట్టల్లో నింపు నానబెట్టిన గోధుమలను నాటుతారు. తండా మధ్యన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిపై బుట్టలను ఉంచుతారు. దాని ఎదురుగా ఊయలలను ఏర్పాటు చేస్తారు.

దేవత బుట్టను దాచి పెడతారు

తీజ్ పందిరిపై ఒక ప్రత్యేకమైన చిన్న బుట్ట ఉంటుంది. దానిని 'చెడ్‌పల్లికుళ్ళిని' అని పిలుస్తారు. యువతులకు సహాయంగా ఉన్న యువకుడు ఎనిమిదవ రోజు ఆ దేవత బుట్టని ఎవరికీ తెలియకుండా తీసుకెళ్లి దాచి పెడతారు. ప్రతి రోజూ బుట్టలకు పూజలు చేస్తున్న యువతులు ఆ బుట్టను తిరిగివ్వాలని అతడిని బతిమిలాడతారు. అప్పుడతను తీజ్ తల్లిదండ్రుల పేర్లు చెప్పాలని, అప్పుడే తానా బుట్టను ఇస్తానని చెప్తాడు. తీజ్ దేవత తల్లి మహాలక్ష్మమ్మ, తండ్రి సేవాలాల్ మహరాజ్ అని యువతులు సమాధానం ఇస్తారు. దీంతో అతడి తాను దాచిపెట్టిన బుట్టను ఇచ్చేస్తాడు. వారా బుట్టను తిరిగి పందిరిపై ఉంచుతారు. అనంతరం పందిరిపై నుంచి బుట్టలను దించుతారు. ఆ రోజంతా ఊయల ఊగుతూ మహిళలు, యువతులు సరదాగా గడుపుతారు. డప్పుల మోతలు, పాటలు, నృత్యాలతో తండాలు మారుమోగుతాయి. సాయంత్రం మొలకల నుంచి తీజ్‌ను తీసి నాయకుడి రుమాలులో పెడతారు. నాయకుడితో పాటూ తండాలోని వారందరినీ ఒక చోట కూర్చోబెట్టి తీజ్ బుట్టలకు పూజలు చేస్తారు. గిరిజన యువతులు మొలకలను తీసి వారి రుమాలులో, చెవుల మధ్యన ఉంచుతారు. తొమ్మిది రోజుల పాటు తమ పూజలందుకున్న తీజ్ తమను వదిలి పెట్టి వెళ్లిపోతుందంటూ బాధతో దుఃఖిస్తారు.



తీజ్ పందిరి వద్ద సంప్రదాయ నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు (ఫైల్)

సౌదీ నుంచి 23 రోజులకే పల్లెగడ్డకు శవం

- తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ విశేష కృషి



మల్లయ్య (ఫైల్)

నారాయణపేట: సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించిన కోస్గిమండలం పోలేపల్లి పల్లెగడ్డ గ్రామానికి చెందిన తడకలి మల్లయ్య(40) మృతదేహం ఈనెల 3న స్వగ్రామానికి చేర్పించడంలో తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నందిదేవేందర్‌రెడ్డి విశేష కృషి చేశారని చెప్పవచ్చు. 2014లో సౌదీలోని దుమ్మామ్‌కు జీవనోపాదికి వెళ్ళిన మల్లయ్య సెలవుపై వచ్చి తిరిగి సౌదీకి వెళ్ళాడు. గతనెల జూలై 13న మల్లయ్య మృతిచెందినట్లు తోటి కూలీలు ఫోన్ ద్వారా భార్య శ్యామలమ్మకు సమాచారమిచ్చారు. 14న జిల్లాకలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు తన భర్త ఆచూకి తెలిపి తమ వద్దకు చేరేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించింది. ఆంధ్రజ్యోతిలో ప్రముఖంగా ప్రచురించిన కథనంతో తెలంగాణ గల్ఫ్ అసోషియేషన్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి గల్ఫ్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి శవాన్ని రప్పించేలా చర్యలు తీసుకున్నారు. మృతుడికి భార్యతో పాటు పదోతరగతి చదువుతున్న భ్రమరాంభిక, 8వ తరగతి చదువుతున్న మహేశ్వరి, మూడో తరగతి చదువుతున్న గణేష్‌లు సంతానం ఉన్నారు. మృత దేహాన్ని సౌదీనుంచి ఇండియాకు త్వరగా పంపాలని నంగి దేవేందర్‌రెడ్డి మధద్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇండియన్ ఎంబాసికి, భారత విదేశాంగ దృష్టికి తీసుకువెళ్ళారు. తెలంగాణ ఎన్‌ఆర్‌ఐ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఈమేయిల్ ద్వారా పంపించారు. ఎట్టకేలకు 23రోజుల తర్వాత శవం ఇండియాకు చేరింది. శవపేటిక రవాణాకు హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్‌నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలం పల్లెగడ్డ వరకు తెలంగాణ ఎన్‌ఆర్‌ఐ విభాగం వారు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు.

రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈమూడేళ్లలో గల్ఫ్‌దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసీ కార్మికులు వివిద కారణాలతో 600ల మందికి పైగా చనిపోయారని శంషాబాద్, హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్‌లోని డెత్ రిజిస్టర్‌లో నమోదయియ్యాయని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్‌రెడ్డి తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు, మృతధన సహాయం చెల్లించాలని 2008లో ఉద్యమనాయకుడిగా కేసీఆర్ అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. కానీ అధికారంలోని వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆమలు చేయడం లేదని విమర్శించారు. విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జిస్తూ దేశ ప్రగతికి పాటుపడుతున్న గల్ఫ్ కార్మికులు చనిపోయిన సందర్భాల్లో వారిని ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యతఅని దేవేందర్‌రెడ్డి అన్నారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందుల్లో ఉన్నవారు సలహాలు, సహాయం కోసం తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ హెల్ప్‌లైన్ నెంబర్ 814 358 8886కు సంప్రదించాలన్నారు. సౌదీనుంచి నెలల తరబడి శవాల తరలింపు సమయం పడుతున్న నేపథ్యంలో 23రోజులకే మల్లయ్య శవం పల్లెగడ్డకు తరలించడంలో దేవేందర్ రెడ్డి కృషి ఎంతో ఉంది.

వంట గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సమాచార ఫోన్ నెంబర్లు
08546278365, 9515641645, 7013959880

వంట గ్యాస్ సిలిండర్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం
9666023456

సినిమా గైడ్



భువనేశ్వర్	- గౌతమ్‌నంద
శివసాయి	- ఫిదా
మాధవ్	- నయీంభాయ్

కూరగాయల ధరలు



టమాట	80	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	20
కాకర	60	బీన్స్	80
బెండ	40	బీట్‌రూట్	60
దొండ	40	పచ్చిమిర్చి	80
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	40
కాలీఫ్లవర్	40	చిలగడదుంప	40
గోరుచిక్కుడు	40	దోసకాయ	30

వర్షం కోసం పూజలు


శివలింగాన్ని జలదిగ్బంధం చేసిన దృశ్యం

రాజోలి: వర్షం కురవాలని కోరుతూ మండల కేంద్రంలోని తుంగభద్ర నది సమీపంలో కొలువై ఉన్న గంగా భవాని ఆలయంలో శుక్రవారం మత్స్యకారుల ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. తొలుత అందరూ నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం గంగాభవానితో పాటు అక్కడే ఉన్న శివుడి విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నది నుంచి ప్రజలు కడవలతో నీటిని తెచ్చి శివలింగం మునిగేలా పోసి జలదిగ్బంధం చేశారు. అలాగే శ్రావణ శుక్రవారం కావడంతో వైకుంఠ నారాయణ స్వామి సన్నిధిలో కొలువైన లక్ష్మీదేవి ఆలయంలో రాజోలి మహిళలు వరలక్ష్మీవ్రతం జరిపారు.

తల్లిపాల వారోత్సవాలు



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఏఎన్‌ఎంలు

అయిజ: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని బీ-అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఏఎన్‌ఎంలు బాలింతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని, పోషకవిలువలు ఎక్కువగా ఉంటాయని, కనుక పిల్లలకు తల్లిపాలే పట్టాలని తెలిపారు. కాన్పుఅయిన గంట తర్వాత పిల్లలకు ముర్రు పాలు తప్పక తాపించాలని చెప్పారు. సంవత్సరం మొదలుకుని 15 ఏళ్లలోపు వయసున్న పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించాలని సందర్భంగా సూచించారు. సమావేశంలో ఏఎన్‌ఎంలు వరలక్ష్మి, పుష్ప, అంగన్‌వాడీ వర్కర్ చంద్రకళ, ఆశవర్కర్ లక్ష్మిదేవి, బాలింతలు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్ష

ఉండవల్లి : ఎస్సీ వర్గీకరణ కోసం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్ష శుక్రవారానికి 7వ రోజుకు చేరింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో నాయకులు ఎలిశామాదిగ, రాజు మాదిగ, ఉండవల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..

- అధ్వానంగా భరత్ నగర్ రోడ్డు
- అవస్థలు పడుతున్న స్థానికులు


బురద మయంగా ఉన్న ఉన్న రోడ్డు

అయిజ టౌన్: పట్టణంలోని భరత్ నగర్ కాలనీ వాటర్ ట్యాంక్ దగ్గరనున్న రోడ్డు అధ్వానంగా ఉంది. మట్టిది కావడంతో గుంతలు పెద్దఎత్తున పడ్డాయి. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా తీవ్ర బురదమయమవుతోంది. దీంతో ఆరోడ్డుపై నడవాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని స్థానికులు పోతున్నారు. కనీసం కాలినడకన కూడా వెళ్లలేకున్నామని అంటున్నారు. అంతేకాకుండా రోడ్డు గుంతల్లో వర్షపు నీరు నిలిచి నిల్వ ఉంటోందని, దీనివల్ల దోమలు వ్యాప్తి చెంది తాము రోగాల భారిన పడుతున్నా మని చెబుతున్నారు. రోడ్డును సీసీగా మార్చాలని పలుమార్లు సంబంధితాధి కా రులు, ప్రజాప్రతినిధులకు విన్నవించామని, ఫలితం లేకపోయిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

- సామూహికంగా పూజల్లో పాల్గొన్న మహిళలు


అయిజలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

అయిజ: మండలకేంద్రంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజల్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం మహాలక్ష్మీ దేవికి ప్రీతిపాత్రమైనది కావడంతో మహిళలు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని జరిపారు. వేకువజామునే ఇళ్లను శుభ్రపరచి అలంకరించారు. అనంతరం సమీపంలోని మహిళల్ని పిలిచి వ్రతాలను నిర్వహించారు. శ్రావణ మాసంలో వచ్చే రెండవ శుక్రవారం ఎంతో సౌభాగ్యప్రదమయింది. భక్తి ప్రవత్తులతో ఈ రోజున శ్రావణ లక్ష్మిని పూజిస్తే సిరిసంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం. పసుపు, కుంకుమ, చందనం, మామిడి ఆకులు, పండ్లు, పూలు, కొబ్బరికాయలు, కొత్త బట్టలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సాయంత్రం ముత్తైదువులకు ఆకులు, వక్కలు, పసుపు, కుంకుమ, పండ్లు, పూలుతో వాయినాలు ఇచ్చారు.

ఉండవల్లి : మండల కేంద్రంలో వెలసిన మణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలో ఉన్న సరస్వతీమాతకు శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేకువ జామునే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం గోపూజతో పూజలు ప్రారంభించారు. అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలను కొనసాగించారు.

• ఇంటర్వ్యూ

హరితహారంలో అందరూ భాగస్వాములవ్వాలి

- జరీనాబేగం, గ్రామపంచాయతీ కార్యదర్శి



ఉండవల్లి: హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటితే పర్యావరణ పరిరక్షణలో తమ వంతు కృషి చేసిన వారమవుతామని మండలంలోని కంచుపాడు, చిన్నఆముదాలపాడు గ్రామాల పంచాయతీ కార్యదర్శి జరీనాబేగం పేర్కొన్నారు. ఆమెను శుక్రవారం ఆంధ్రజ్యోతి పలకరించగా పలు విషయాలు వెల్లడించారు.

చిన్న ఆముదాలపాడు గ్రామంలోఅభివృద్ధి కుంటుపడుతోందని గ్రామస్థుల ఆరోపణ. మీరేమంటారు?

ఆ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికై గ్రామజ్యోతిలో తీర్మాణం చేసి పంపాం. కానీ మంజూరు కాలేదు. మిగతా చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం.

వర్షాకాలంలో అపరిశుభ్రత నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

కంచుపాడులో డంపింగ్‌యార్డు పని జరుగుతోంది. చిన్నఆముదాలపాడులో పూర్తయింది. ఇక రోడ్లపై మురుగునీరు లేకుండా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం.

కంచుపాడులో పింఛన్ పొందేందుకు వృద్ధులు, వికలాంగులు 3కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఏమంటారు ?

ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. హరితహారానికి వచ్చిన కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లాం.

హరితహారంలో ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు ?

కంచుపాడులో 10,400, చిన్నఆముదాలపాడులో 7000మొక్కలను నాటాం.

పర్యావరణ పరిరక్షణకు పాటు పడదాం

- ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాములు పిలుపు

అయిజ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇందుకు గాను మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రాములు పిలుపునిచ్చారు. మండలంలోని పులికల్‌గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆయన జడ్పీటీసీ చంద్రావతి, ఎంపీడీఓ నాగేంద్రంతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చెట్లు పర్యావరణ పరిక్షణకు ప్రాణమని తెలిపారు. జీవులకు ప్రాణవాయివు అందాలంటే పచ్చదనం పెంపొందాలన్నారు. కనుక ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, అడవులను సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరీ, ఎంఈఓ గిరిధర్, టెక్నికల్ అసిస్టెంట్ గోవర్ధన్‌రెడ్డి, ఏపీఓ చంద్రశేఖర్, ఈసీ సందీప్, పంచాయతీ కార్యదర్శి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా అధికారి

మేడికొండలో హరితహారం

అయిజ: మండలంలోని మేడికొండలో శుక్రవారం మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా గ్రామ సర్పంచ్ వెంకటేష్, ఎంపీడీఓ నాగేంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ సుమంత్ కలిసి ఈ కార్యక్రమం చేపట్టారు. మొక్కల నాటి పర్యావరణాన్ని పెంపొందిద్దామని ఈ సందర్భంగా నిర్ణయించుకున్నారు. పచ్చదనం వెల్లి విరిసేలా చూద్దామన్నారు.

రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటిన అధికారులు..

రాజోలి: ప్రతి గ్రామంలోనూ 40 వేల మొక్కలను నాటాలన్న సంకల్పంతో అధికారులు, ప్రజలు పని చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాజోలి నుంచి శాంతినగర్ వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా అధికారులు మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా గ్రామానికి 40 వేల మొక్కలు నాటాలనే సంకల్పంతో అందరూ కలిసి కృషి చేస్తున్నామని శుక్రవారంతో 10 వేలకు పైగా మొక్కలు నాటామని ఎంపీడీఓ నర్సింహులు తెలిపారు. రేపు రాజోలి నుంచి గార్లపాడు, తుమ్మిళ్ల రహదారిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి, స్పెషలాఫీసర్ ఏడీఏ ఖాద్రి, ఈవోఆర్‌డీ సురేష్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, వ్యవసాయ అధికారులు చంద్రశేఖర్, ధీరజ్‌కుమార్, సర్పంచు మోచి హుసేన్, ఉప సర్పంచు దస్తగిరి పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని జల్లాపూర్, పల్లెపాడు, చండూరు గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా శుక్రవారం మొక్కలు నాటినట్లు ఎంపీడీఓ ముసాయిదాబేగం తెలిపారు. హరితహారంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులు పాఠశాలల ఆవరణలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.